# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 12, జులై 2023 | 16 పేజీలు




## అధికారులు చట్టాల గురించి అవగాహన కల్పించాలి



8లో...



# సిఎంఆర్ వరిధాన్యం పక్కదారి పట్టిందా..?

2లో..

రైస్‌మిల్లులపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆకస్మిక దాడులు

తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించం..

సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి నేరుగా వరిధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లుల యజమానులకు సిఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) కింద షరతులతో కూడిన ధాన్యం సరఫరా చేస్తుంది. రాష్ట్రంలో పలుచోట్ల సిఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టిన సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని, అదేవిధంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతంలో సిఎంఆర్ వరిధాన్యం తీసుకున్న రైస్‌మిల్లులు ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో బియ్యం (ఎసికెల) ద్వారా ప్రభుత్వానికి పెట్టకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కరీంనగర్ జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్‌డిలు ప్రభాకర్, శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో 15మంది అధికారులు రెండు గ్రూపులుగా విడిపోయి మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని 8రైస్ మిల్లులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు.

## భవిష్యత్ తరాలకు అనుగుణంగా కరీంనగర్ అభివృద్ధి

రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని మానేరు రివర్ ప్రంట్, కేబుల్ బ్రిడ్జి, ఐలాండ్ మొదలగు పనులన్ని భవిష్యత్తు అవసరలకు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాకు తలమాణికంగా నిర్మిస్తున్న మానేరు రివర్ ఫ్రంట్ పనులపై మంత్రి గంగుల కమలాకర్ సమీక్షించారు.

2లో..





## 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశం

- రక్షణపై చర్చించిన అధికారులు
- తగిన చర్యలు చేపట్టాలని డిడిఎంఎస్ సూచనలు

2లో..

## గర్భిణీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

ఆత్మీయతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలి

గర్భిణీలకు సేవలు అందించే విషయంలో మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటీవ్‌లు క్రియాశీలంగా పనిచేయాలి

ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించేలా వైద్యులు పనిచేయాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రికి పరీక్షలు, చికిత్స, డెలివరీ కోసం వచ్చే గర్భిణీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేగంగా సేవలు అందేలా చూడాలని వైద్యాధికారులు, మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటీవ్‌లకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు.



2వ పేజీలో...

## గ్రామాల్లో పెండింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలి

పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** గ్రామాల్లోని పెండింగ్ పనులను ప్రజాప్రతినిదులు, అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తిచేయాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి గ్రామాల్లోని ప్రతివార్డులో సమావేశాలు నిర్వహించి స్వచ్ఛభారత మిషన్ పట్ల ప్రజలకు అవగాహన కలి ్పంచాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని నాగారం గ్రామంలో పర్యటించి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు.



2వ పేజీలో...

# సిఎంఆర్ వరిధాన్యం పక్కదారి పట్టిందా..?

మొదటి పేజీ తురువాయి..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి నేరుగా వరిధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లుల యజమానులకు సిఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) కింద షరతులతో కూడిన ధాన్యం సరఫరా చేస్తుంది. రాష్ట్రంలో పలుచోట్ల సిఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టిన సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని, అదేవిధంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతంలో సిఎంఆర్ వరిధాన్యం తీసుకున్న రైస్‌మిల్లులు ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో బియ్యం (ఎసికెల) ద్వారా ప్రభుత్వానికి పెట్టకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కరీంనగర్ జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్‌డిలు ప్రభాకర్, శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో 15మంది అధికారులు రెండు గ్రూపులుగా విడిపోయి మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని 8రైస్ మిల్లులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. పట్టణంలోని వరుణ్‌తేజ్ ఇండస్ట్రీ, గోమాత రైస్ మిల్, లక్ష్మి గణపతి ఇండస్ట్రీ, మహాలక్ష్మి రైస్‌మిల్‌తో పాటు ఏడు మిల్లులలో ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ఓ రైస్‌మిల్‌కు చెందిన యజమాని ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని 40లారీల మేర పక్కదారి పట్టించినట్లు అధికారుల తనిఖీలలో వెల్లడైనట్లు తెలిసింది. కార్పోరేషన్ చైర్మన్ సమక్షంలో హుజురాబాద్‌లో ఒక వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు ఆకస్మిక తనిఖీలు చేయడం ఈ ప్రాంతంలో చర్చానీయాంశంగా మారింది. పట్టణంలోని హనుమాన్ రైస్ మిల్‌లో ఇప్పటికే అక్రమాలు జరిగినట్లు గుర్తించిన అధికారులు కేసు నమోదు చేసి చర్యలకు ఆదేశించినట్లు తెలిసింది. హుజురాబాద్ పట్టణంలోని రైస్‌మిల్లులలో గతంలో సైతం సిఎంఆర్ వరిధాన్యం పక్కదారి పట్టినట్లు అధికారులు తమ నివేదికల్లో వెల్లడించారు. ప్రభుత్వం రైస్ మిల్లులకు ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లలో సంవత్సరానికి రెండు మార్లు సిఎంఆర్ ధాన్యం ఏ మేరకు తీసుకుంటారో.. ఆ లెక్కన ప్రభుత్వ నిబంధనలకు లోబడి బియ్యం సివిల్ సప్లై శాఖకు అప్పగించాలి. ఆ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చిన హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలోని పలు రైస్ మిల్లుల యాజమాన్యాలు కోట్లాది రూపాయల వరిధాన్యాన్ని గత మూడు సంవత్సరాలుగా ఏ సీజన్‌కు ఆ సీజన్‌లో ఎసికెలు ప్రభుత్వానికి పెట్టకుండా ప్రభుత్వ వరిధాన్యాన్ని దూర ప్రాంతాలకు అమ్ముకుని నగదు చేసుకోవడం జరుగుతున్నట్లు అధికారుల విచారణలో వెలుగు చూసింది. సన్నధాన్యం సేకరణలో మిల్లర్ల మొగ్గు..రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సివిల్ సప్లై శాఖ అధికారులు జిల్లా డిసిఎస్‌వో దగ్గర నుండి అనుమతి పొందిన మేరకు ఐకెపి, సింగిల్‌విండో, డిసిఎంఎస్ ప్రభుత్వ అనుబంధ సంస్థల కొనుగోలు సంస్థల నుండి సిఎంఆర్ వరిధాన్యం తీసుకునే సమయంలో మిల్లర్లు వాళ్లకు ఉన్న



పరపతితో సన్నరకాలకు చెందిన.. సాంబమషూరి, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం, ఇతర సన్నరకాల వరిధాన్యాన్ని వందల లారీల మేరకు ధాన్యం తీసుకుని ఆ ధాన్యాన్ని ఎక్కువ ధరలకు బయటి ప్రాంతాలకు అమ్మడం.. లేదా మిల్లింగ్ చేసి రైస్ డిపోలకు బియ్యాన్ని అమ్మడంతో మిల్లర్లు కొట్లాది రూపాయలు గడిస్తున్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. సిఎంఆర్ వరిధాన్యం స్థానంలో ప్రైవేట్ సీడ్ కంపెనీలకు చెందిన మగ వరిధాన్యాన్ని తక్కువ ధరలకు కొనుగోలు చేసి ప్రభుత్వం ఇచ్చిన ధాన్యంలో ఈ ధాన్యాన్ని కలిపి లెక్కలు చూపుతున్నట్లు అధికారుల తనిఖీలలో వెలుగు చూసింది.

**అక్రమాలకు పాల్పడ్డ మిల్లులపై కఠినంగా చర్యలు తీసుకుంటాం.. సివిల్ సప్లై చైర్మన్**

ప్రభుత్వ వరిధాన్యాన్ని సిఎంఆర్ కింద మిల్లింగ్ చేసి ఇవ్వవల్సిన రైస్‌మిల్లు యాజమాన్యాలు ఎలాంటి తప్పిదాలకు పాల్పడిన ఎంతటి వారైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించారు. ప్రభుత్వ పరంగా మేము ఇచ్చిన వరిధాన్యం భద్రంగా ఉందా..? లేదా సకాలంలో ఎసికెలు పెట్టారా.. ఇంత వరకు పెట్టనివారిపై 25శాతం పేనాల్టీతో వారి నుండి వసూలు చేయడం జరుగుతుందని రవీందర్ సింగ్ వెల్లడించారు. గోదాములలో భద్రంగా ఉందా.. లేదా.. మా బియ్యాన్ని నమ్ముకున్న, మా ప్యాడిని అమ్ముకున్న కఠినంగా చర్యలు తీసుకుంటాం. వాళ్ల మిల్లుల విద్యుత్ బిల్లులు, వాళ్ల రికార్డులు తనిఖీ చేసి వాళ్ల రికార్డులు సరిగ్గా లేని మిల్లులపై మండిపడ్డారు. తమ తనిఖీలను త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సివిల్ సప్లై కార్పోరేషన్ ద్వారా నివేదక అందజేస్తామని రవీందర్ సింగ్ తెలిపారు. ఆయన వెంట హుజురాబాద్‌లో జరిగిన తనిఖీలలో జిల్లా పౌరసరఫరాల డిసిఎస్ఓ సురేష్‌రెడ్డి, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డితో పాటు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐలు, ఎస్సైలు 15మంది రెండు గ్రూపులుగా విడిపోయి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా జరుగుతాయని రవీందర్ సింగ్ వెల్లడించారు.

# భవిష్యత్ తరాలకు అనుగుణంగా కరీంనగర్ అభివృద్ధి

**- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

మొదటి పేజీ తురువాయి..



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న నాటి నుండి మూసపద్ధతిలో అభివృద్ధికి ఆమడదూరంలో జీవనాన్ని సాగించామని గుర్తుచేశారు. కనులకు ఆనందానిచ్చే నీరు, పచ్చని వాతావరణంతో తెలంగాణలో కొత్తశోభను సంతరించుకునేలా ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు, హరితహారం వంటి బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో జలకళను సంతరించుకున్న మానేరు ప్రాంతాన్ని భవిష్యత్ తరాల ఆలోచనలకు అనుగుణంగా మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జీ నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణలో అభివృద్ధి పనుల కొరకు వెలువడిన మొట్టమొదటి ప్రభుత్వ ఉత్తర్వు కేబుల్ బ్రిడ్జి నిర్మాణం కోసం అని, కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి పూర్వ సభర్మతి వంటి నిర్మాణాలను పరిశీలించడం జరిగిందని, వాటికన్న గోపపగా ప్రజలకు వినోదాన్ని అందించడంతోపాటు దక్షిణ భారతంలోనే గొప్పదైన పర్యాటక ప్రాంతంగా కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి పరిచి ప్రపంచస్థాయి పర్యటకులను ఆకర్షించేలా మానేరు రివర్ ఫ్రంట్ పనులను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. మొదటి విడతలో కేబుల్ బ్రీడిన, డెనమిక్ లైట్టింగ్, పలు ఐలాండ్‌ల నిర్మాణాలను పూర్తి చేసుకొని ప్రారంభించుకోవడం జరిగిందని, రెండవ విడతలో చేపడుతున్న మానేరు రివర్ ఫ్రంట్ పనులను సెప్టెంబర్ మొదటివారంలోగా పూర్తిచేసుకొని ప్రారంభించుకునేలా పటిష్టమైన ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయనున్న బిగ్ ఓ వంటి వాటిని ప్రత్యక్షంగా పరిశీలించడానికి ఉత్తర కొరియా, సియోల్, యోసు వంటి ప్రాంతాలను సందర్శించడం జరిగిందని, ప్రజలకు వినోదాన్ని అందించే దిశగా నిర్మించిన బిగ్‌ఓతో పాటు పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించడం జరిగిందని తెలుపుతూ, పరిశీలించిన పలు ప్రదేశాల ఫోటోలు, వీడియోలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. జిల్లాలో ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా, పూర్తిస్థాయి రక్షణ ప్రమాణాలను పాటిస్తూ చేపడుతున్న కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో మరింత అభివృద్ధి పరిచి బావితారలకు ఆస్తిగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, సిపి సుబ్బారాయుడు, అడిషనల్ డిసిపి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, ఇరిగేషన్ పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బీ ఈఈ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పెండింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలి

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా గ్రామపంచాయతీ భవనంలో అధికారులో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని అదేవిదంగా కమ్యూనిటి ఇంకుడు గుంతలను త్వరతిగతిన ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రతివార్డులో సమావేశాలు నిర్వహించాలన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపైన పొడిచెత్త, తడిచెత్త, పరిసరాల పరిశుభ్రతపైన ప్రజలకు అవగాహన కల్పించచాలన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్‌ను ప్రత్యేకంగా సేకరించి కేటాయించిన ఏజెన్సీకి అప్పగించాలన్నారు. అనంతరం గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్డును సందర్శించి ఎరువుల తయారీ విధానాన్ని పరిశీలించారు. న్యాక్ భవనంలో శిక్షణపొందిన వారితో కలెక్టర్ మాట్లాడి వారికి ఉపాధిహామి కింద పని లభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, స్వచ్ఛభారత మిషన్ మేనేజర్ రాఘవులు, ఎంపిడివో రమేశ్, తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# గర్భిణీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

మొదటి పేజీ తురువాయి..

మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వేములవాడ ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రిలో ప్రసూతి సేవల కోసం వచ్చే గర్భిణీలకు వైద్య సేవలు వేగంగా అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పిఆర్ వ్యవస్థ(మెటర్నిటి సర్వీస్ ఎగ్జిక్యూటీవ్) ట్రయల్ రన్ అమలును పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణీల వివరాల నమోదు నుంచి పరీక్షలు, స్కానింగ్, లేబర్ రూం తదితర సేవలను పరిశీలించారు. గర్భిణీలతో జిలా ్ల కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. పిఆర్ వ్యవస్థ ప్రభావంతంగా అమలయ్యేందుకు వైద్యాధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వ్యవస్థ అమలులో మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటీవ్ పాత్ర ఎంతో కీలకం అన్నారు. జిల్లా ఆసుపత్రిలో వేములవాడ ఏరియా ఆసుపత్రిలో నియమించిన 13 మంది మెటర్నిటీ సర్వీస్‌ఎగ్జిక్యూటీవ్ లు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలన్నారు. 3 షిఫ్ట్‌లలో 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. హెల్త్ సూపర్ వైజర్‌లను వారి సహాయకులుగా ఏర్పాటు చేసిన నర్సింగ్ విద్యార్థులను సులభంగా గుర్తించేలా ఏర్పాటు చేసిన ప్రత్యేక డ్రెస్ కోడ్ బ్లెజ్ కోట్, స్లీవ్‌లెస్ బ్లేజ్‌ను విధిగా ధరించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్ల గర్భిణీలకు స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు అన్ని రకాల వైద్య సేవలను మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటీవ్‌లు, నర్సింగ్ విద్యార్థినీలు దగ్గరుండి అందించాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.మురళీధర్‌రావు, వేములవాడ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.మహేష , మెటర్నిటీ ప్రోగ్రాం అధికారి డా.మహేష్, ఆర్ఎంవో డా.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశం

మొదటి పేజీ తురువాయి..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఇల్లందు క్లబ్‌లో 18వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి హైదరాబాద్ రీజియన్ సౌత్ సెంట్రల్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ భూషణ్ ప్రసాద్ సింగ్ అధ్యక్షత వహించారు. డిడిఎంఎస్ ఎన్.నాగేశ్వర్ రావు, సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వికె శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా గని ప్రమాదాలలో మరణించిన వారికి మౌనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం ఏరియా సేఫ్టీ అధికారి బండి సత్యనారాయణ గత 17వ రక్షణ సమావేశ మినిట్స్‌పై, ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, అన్ని గనుల మెనేజర్లు, రక్షణాధికారులు రక్షణపై చర్చించారు. గుర్తింపు సంఘం వైస్ ప్రెసిడెంట్ గండ్ర దామోదర్ రావు జిఎం కమిటీ సభ్యులు రక్షణ విషయంలో ఏమి చేయాలో సూచించారు. అనంతరం డిడిఎంఎస్ మాట్లాడుతూ గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, గనుల్లో ప్రమాదాల నియంత్రణకు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో డిఎంఎస్‌లు బి.బెహెరా, ఎం.అరుముగం, డిడిఎంఎస్ బి.వెంకన్న, డిడిడిఎస్ దిలీప్ కుమార్, డిడిఎంఎస్ కె.ప్రేమ్‌కుమార్, సింగరేణి వివిధ విభాగాల జిఎంలు ఎస్‌డిఎం సుభానీ, కె.గురవయ్య, ఎస్.సాంబయయ్య, యూనియన్ల ప్రతినిధులు గండ్ర దామోదర్ రావు, ఆర్.శ్రీనివాస్, ఎం.ఖయ్యూమ్, కె.సదానందం, ఎం.శ్రీనివాస్, ఎ.హరిణ్, సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని పలువురు అధికారులు పాల్గొన్నారు.



# రెండవ విడత గొర్రెల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామంలో మంగళవారం 2 విడుత గొర్రెల పంపిణీలో భాగంగా 53 మంది లబ్ధిదారులు ఉండగా 20 మంది లబ్ధిదారులకు గొర్రెలు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాల్వశ్రీరాంపూర్ మండలంలో 2వ విడత 840 యూనిట్ల 10 కోట్ల 50 లక్షల రూపాయల గొర్రెల పంపిణీ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఎల్లవేళలా వెన్నంటే ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య,రైతుల సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య,పిఎసిఎస్ చైర్మెన్ చదువు రామచంద్రారెడ్డి,ఎఎంసి చైర్మెన్ జిన్నా రామచంద్రారెడ్డి,మండల పశువుల డాక్టర్ గండు సురేష్,ఆడెపు రాజు,సుంకం మల్లారెడ్డి,సర్పంచ్ లంక రాజేశ్వరి సదయ్య, ఎంపిటిసి గడ్డం రాంచంద్రం,మాజీ సర్పంచ్ జక్కె రవి,మాజీ ఎఎంసి వైస్ చైర్మెన్ బూసి సదాశివరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మెన్ కామిడి సంధ్య వెంకటరెడ్డి,యాదవ సంఘం డైరెక్టర్లు సభ్యులు, గ్రామస్థులు, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి వాఖ్యలను వక్రీకరించారు

## -టిపిసిసి డెలిగేట్ సుజిత్‌రావు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

విద్యుత్ కొనుగోళ్ళ అక్రమాలపై, రైతులకు సరఫరా కాని నాణ్యమైన విద్యుత్ గురించి ఆమెరికా సభలో కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ నాయకులు వక్రీకరించి ప్రచారం చేస్తున్నారాని టిపిసిసి డెలిగేట్ సుజిత్‌రావు మండిపడ్డారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఉత్తేజాన్ని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారాని, బిఆర్ఎస్ పార్టీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారాని రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కానుందని తెలిపారు. కాంగ్రెస్ రైతు పక్షపాతి అని ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వ మన్నారు. రేవంత్‌రెడ్డి నాణ్యమైన విద్యుత్ రైతులకు అందట్లేదని వాఖ్యానించారాని ఇట్టి విషయాన్ని బిఆర్ఎస్ వక్రీకరించారాని ఇది సమంజసం కాదని తెలిపారు. రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలకు రైతుల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారాని కాంగ్రెస్ ఆధికారంలోకి రాగానే వెంటనే రైతులకు రెండు లక్షల ఋణమాఫీ, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తుందని తెలిపారు.

# తాళం వేసిన ఇండ్లే టార్గెట్

- ఘరానా దొంగ అరెస్ట్ - రూ.12.11లక్షల నగదు, 102.8 గ్రాముల బంగారం, 645 గ్రాముల వెండి రికవరీ
- వివరాలను వెల్లడించిన రామగుండం సిపి రెమా రాజేశ్వరీ
- సిబ్బందిని అభినందించిన సిపి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను సుల్తానాబాద్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం పెద్దపల్లి డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. దొంగతనాలకు పాల్పడుతున్న కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన జెట్‌పట్ పవన్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం 6గంటల సమయంలో సుల్తానాబాద్ సిఐ జగదీష్ తన సిబ్బందితో కాల్వశ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడు పోలీసులను చూసి అనుమానాస్పదంగా సంచరిస్తుంటే, దాన్ని గమనించిన పోలీసులు అతని పట్టుకున్నట్లు తెలిపారు. అతన్ని విచారించగా, ఈ నెల 05న సుల్తానాబాద్ మండలం అల్లిపూర్ గ్రామంలో రావుల మల్లయ్య ఇంట్లో చొరబడి ఆరున్నర తులాల బంగారం, 25 తులాల వెండి, 11లక్షల రూపాయల నగదు దొంగిలించినట్లుగా ఒప్పు కున్నట్లు తెలిపారు. అప్పుడు మల్లయ్య ఫిర్యాదుతో కేసు నమోదుచేసుకున్న పోలీసులు దొంగను గుర్తించేందుకు పలు బృందాలుగా ఏర్పడి ఆచూకి కోసం వెతుకుతుండగా, మంగళవారం ఉదయం కాల్వశ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద పట్టుబడ్డాడని తెలిపారు. జెట్‌పట్ పవన్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడని, జల్సాలకు, చెడు అలవాట్లకు బానిసైన పవన్ 2022వ సంవత్సరంలో ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో కిడ్నాప్ చేసిన కేసులో చెన్నూరు, బెల్లంపల్లి 2 పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. కాగా ఆ కేసుల్లో అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్లాడని, ఆ సమయంలో దొంగతనం కేసులో జైలుకు వచ్చిన వారితో పరిచయం ఏర్పడుచుకొని సులువుగా దొంగతనాలు చేసే విధానాన్ని తెలుసుకొని, జైలు నుంచి తిరిగి వచ్చాక తాళం వేసిన ఇండ్ల కోసం వెతికి, రాత్రి సమయంలో ఆ ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడ్డాడని తెలిపారు. పవన్ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, పొత్కలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి, కాల్వశ్రీరాంపూర్ పరిధిలో అయిదు దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు. అతని వద్ద నుంచి రూ.12.11లక్షల నగదు, 102.8 గ్రాముల బంగారం, 645 గ్రాముల వెండి రికవరీ చేసినట్లు, ఒక ఆపిల్ మొబైల్ ఫోన్, టిఎస్ 36 డి 5065 పల్సర్ బైక్, మొత్తం వీటి విలువ 19,11,000 రూపాయలు ఉంటుందని తెలిపారు. కాగా దొంగను పట్టుకున్న పోలీస్ సిబ్బంది సిపి అభినందించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, ఎసిపి ఎ.మహేష్, సుల్తానాబాద్ సిఐ కె.జగదీష్, ఎస్ఐ కాల్వ శ్రీరాంపూర్ టి.శ్రీనివాస్, సుల్తానాబాద్ ఎస్ఐలు ఎ.విజయేందర్, బి.అశోక్ రెడ్డి సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బందికి సిపి రివార్డు అందజేశారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## - రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఈ నెల 25, 265వ తేదీలలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజ్య సభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.క్రిష్ణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ బిసి భవన్‌లో జరిగిన జిల్లా అధ్యక్షుల సమావేశంలో ఆర్.క్రిష్ణయ్య ప్రసంగించారు. పెద్దపల్లి జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఢిల్లీలో చేపట్టిన ప్రతి ధర్నా కార్యక్రమానికి పెద్దపల్లి నుంచి వందలాది మంది తరలి రావడంపై ఆర్.క్రిష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. చట్ట సభల్లో బిసిల రిజర్వేషన్లు సాధించే దిశలో అంతిమ పోరాటంలో ఉన్నామని ఆర్.క్రిష్ణయ్య పేర్కొన్నారు. ఈ నెలలో చేపట్టబోయే ధర్నా కార్యక్రమం అత్యంత కీలకమైందని, పెద్ద ఎత్తున తరలించేందుకు శ్రేణులను కదలించాలని ఆయన కోరారు.



# నేరాలు-దారుణాలు

## బాలుని ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన ఇప్ప అజయ్ (15)అనే బాలుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం ఎకీన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువతున్న అజయ్ ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. విద్యార్థి మృతితో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. బాలుని తల్లిదండ్రులు విజయ, చంద్రయ్య ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున న్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ వివరించారు.

## నర్సింగాపూర్ లో వ్యక్తి ఆత్మహత్య

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం నర్సింగాపూర్ లో అదే గ్రామానికి చెందిన శివరాత్రి శీనయ్య తనకున్న వ్యవసాయ భూమిని పంచి ఇవ్వగా కొంతకాలంగా తమ పేర్ల పట్టా చేయాలని ఇరువురు కుమారులు గొడవకు దిగుతుండగా మంగళవారం తెల్లవారుజామున మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## ఆరవరోజుకు చేరిన పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

ఎలిగేడు,ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాం డ్లను పరిష్కరిం చాలని కోరు తూ మంగళవారానికి ఆరవరోజు సమ్మెలో పాల్గొన్నారు. శిబిరం నుండి ర్యాలీగా వెళ్లి డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరువురాల లచ్చయ్య,దేవయ్య,శ్రీనివాస్,సత్యనారాయణతో పాటు మహిళా సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి అభివృద్ధిలో కొమొరెడ్డి రాములుది క్రియాశీలక పాత్ర

## -మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు మెట్‌పల్లి అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించారాని మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మెట్‌పల్లి నియోజకవర్గం యొక్క అభివృద్ధిలో కొమొరెడ్డి రాములు క్రీయాశీలక పాత్ర పోషించారాని కొమొరెడ్డి రాములు న్యాయవాదిగా, జర్నలిస్టుగా, రాజకీయ నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగారాని తెలిపారు. మెట్‌ఫల్లి, కోరుట్ల పరిసర గ్రామాలలో కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారాని బడుగు బలహీన, ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీల అభివృద్ధి కొరకు పాటుపడ్డారాని తెలిపారు. కొమొరెడ్డి రాములు ఒక మంచి రాజకీయ నాయకుడిగా కాకుండా జర్నలిజం చేసిన వ్యక్తిగా సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి అనేక పోరాటాలు సైతం తన వంతు కృషి చేశారాని తెలిపారు. కొమొరెడ్డి రాములు కుమారుడైన సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి విజయ్ ఆజాద్‌లు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారాని మీరు ఏ విధంగా అయితే కొమొరెడ్డి రాములుకి సహాయ సహకారాలు అందించారో అలాగే వీరికి కూడా అందించాలని కోరారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేయబోతున్నాడాని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు మీ ఆశీస్సులుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమొరెడ్డి రాంచంద్, సరోజ, ఎర్రోళ్ళ హనుమండ్లు, కౌన్సిలర్ ఎండి షాకీర్, యామ రాజయ్య, మాజీ వైస్‌చైర్మెన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఖుతుబోద్దిన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హిందూ సామ్రాట్, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను బీజేపీ 31వ వార్డు కౌన్సిలర్ పెండెం గణేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందుత్వ సిద్ధాంతా కోసం పోరాటే సేవకుడు, తెలంగాణలో అధికారంలోకి తీసుకురావాడానికి పాదయాత్రకి కదం తొక్కిన నాయకుడు పల్లె ప్రజల్లోకి బీజేపీని విస్తరించిన నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాసం ప్రసాద్, గుజ్జుల అజయ్, జక్కుల ప్రవీణ్, గుండేటి సంజీవ్, రుద్ర ప్రశాంత్, మామిడిపల్లి విజయ్, గుండేటి సాయికుమార్, వాసాల నవీన్, మిట్టపెల్లి రవి, వెగ్యారపు అభిషేక్, చెన్న విశ్వేష్, ఉదయ్, సాయిచందు, బన్నీ, ధీరజ్, సంజయ్, అక్షయ్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, కార్యదర్శి గంధ్ర విజయ్‌రావు, జగిత్యాల కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, నాయకులు మల్యాల మారుతి, ప్రతాప్, శ్రీనివాస్, సత్యం, సురేష్, ప్రవీణ్‌గౌడ్, హేష్, అనీల్‌రెడ్డి, కిశోర్, రాజు, గంగమల్లయ్య, శ్రీకర్, అద్వానీ, రాజం, శ్రీనివాస్, సాయి, వెంకటేష్‌గౌడ్ రాహుల్ , ప్రసాద్, శాంతారం, రాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్ట్ పిల్లలకు స్కూల్ ఫీజుల్లో రాయితీ కల్పించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అక్రిడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టు పిల్లలకు అన్ని ప్రైవేట్ పాఠశాలలో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే హెచ్-143తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ పక్షాన జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు స్కూల్ ఫీజులో 50శాతం రాయితీ కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూ హెచ్- 143 ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బొమ్మటి అంజుగౌడ్, ప్రధాన కార్యదర్శులు సందుపట్ల రాజేశం, ఒడ్యాటి ప్రవీణ్, మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో బీజేపీ నాయకుల పూజలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ జన్మదినం పురస్కరించుకుని మండల బీజేపీ నాయకులు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. సంజయ్‌కు ఆయురారోగ్యాలు ప్రసాధించి పార్టీకి రాష్ట్రానికి సేవలు అంధించాలని దేవున్ని ప్రార్ధించారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, నాయకులు పత్తి స్వామిరాజ్, రాజుగౌడ్, మేకార్తి శ్రీనివాస్, పురుషోత్తం, కోడే రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ముప్పిరితోట సర్పంచి నిధుల దుర్వినియోగంపై డిఎల్పిఓ విచారణ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ముప్పిరితోట సర్పంచి ఐలయ్యయాదవ్ గ్రామ అభివృద్ధికి వచ్చిన నిధులను దుర్వినియోగం చేశాడని ఇదే గ్రామానికి చెందిన కందుల కొమురయ్య,జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో మంగళవారం పెద్దపల్లి డిఎల్పిఓ వేణుగోపాల్,ముప్పిరితోట గ్రామపంచాయతీలో విచారణ జరిపారు.గ్రామంలో వీధి దీపాలు పెట్టకుండా పెట్టినట్లు వేల రూపాయల బిల్లులు పట్టుకున్నారని గ్రామంలో 60 ట్రిప్పుల మట్టిపోసి 100 ట్రిప్పుల మట్టి పోసినట్టు అధికారుల అండదండలతో దొంగ బిల్లులు పెట్టుకొని నిధులు స్వాహా చేశారని హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని సర్పంచి సెక్రటరీ కుమ్మక్కై నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ విద్యుత్ దీపాలు పెట్టడంలో పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడి నిధులు దుర్వినియోగం చేశారని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు డిఎల్పిఓ తెలిపారు.మట్టి విషయమై సంబంధిత పిఎఆర్ఎఈ ద్వారా ఎం బి రికార్డు తీసుకోవాలని సూచించారు. వీరి వెంట ఎంపీఓ అనిల్‌రెడ్డి,సర్పంచ్ ఐలయ్య,కార్యదర్శి ఉన్నారు.

## కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నిరవధిక సమ్మె ఆరవ రోజుకు చేరుతుంది శిబిరం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంద రాజేందర్,సిఐటియు మండల అధ్యక్షుడు కలవేన గట్టయ్య,,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కార్మికులతో కలిసి తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ,ప్రభుత్వానికి వ్యతిరేకం నినాదాలు చేస్తూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు భద్రత లేదని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులకు బూట్లు,బ్లౌజులు, మాస్కులు,ఇవ్వకపోవడంతో ఎంతోమంది పారిశుద్ధ్య కార్మికులు అనారోగ్య బారిన పడ్డారన్నారు. మల్టీ పర్పస్ విధానం ద్వారా గ్రామంలో కార్మికులు అన్ని పనులు చేస్తున్నారని మల్టీపర్పస్ విధానం ద్వారా గ్రామ పంచాయతీ కార్మికులను విద్యుత్ పనులకు వినియోగించుకోవడం వల్ల గతంలో ఐదుగురు కార్మికులు చనిపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఆరోగ్యం కోసం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువలు తీస్తూ అనారోగ్యానికి గురవుతున్నామని వచ్చే జీతానికి ఇటు అనారోగ్యం చూసుకోలేక అటు కుటుంబ పోషణ గడవక ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు గౌరవ వేతనం 26,000 చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,ప్రమాద బీమా కల్పించాలని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని,తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్ల రాజబాబు ఇష్టం సంపత్,గోపగోని శ్రీనివాస్,గుడాల మొగిలి,ఓదెల రాజు,అంబాల లక్ష్మణ్,బొల్లి సమ్మయ్య,మామిడి సుజాత,రాచర్ల లత,కన్నూరి రాజేశ్వరి,ఎడెల్లి ఓదమ్మ,ఆరేపల్లి లక్ష్మి,శిలుముల పుష్పలత,బెజ్జాల రాజయ్య, గ్రామపంచాయతీ కార్మికులు,తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సమాయం అందించిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన ఓడ్నాల రంగయ్య ఇంటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబమని అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ మృతుని కుటుంబానికి 5000 వేలు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతర్ల కాంతయ్య,పద్మశాలి సంఘం నాయకుడు లక్ష్యంపతి,కేసీఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు అమరగాని శ్రీనివాస్,టిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ నాయకులు బొల్లంతయ్య,వేల్పుల గట్టయ్య,స్వామి,భూమయ్య, రాజయ్య,హరీష్, రమేష్,సంపత్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్ యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్, అనుచరుడు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సైనికుడు గడ్డం వెంకటేష్‌గౌడ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని, రాజకీయాలలో మరింత ఉన్నత పదువులు అధిరోహించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండూరు జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీంద్ర్‌రావు జన్మదిన వేడుకలు మంగళ వారం గంభీ.రావుపేట మం డల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట ఘనంగా జరిగాయి. జన్మదినం పురస్కరించుకుని కెక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఎంపీపీ వంగ కరుణ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండల, పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, పెద్దవేని వెంకటిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## పాత పెన్షన్ సాధన సంకల్పయాత్రకు సంపూర్ణ మద్దతు

జగిత్యాల,ప్రభాతవార్త :



కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న ప్రధాన డిమాండ్‌తో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నిర్వహించతలపెట్టిన పాత పెన్షన్ సంకల్ప రథ యాత్రకు,ఆగస్టు 12న నిర్వహించే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి కూడా టిఆర్‌టిఎఫ్ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో టిఎస్‌సిపిఎస్‌ఈయు సంఘం నిర్వహించ తలపెట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రకు సంబంధించి పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించిన సందర్భంగా టిఆర్‌టిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల విద్యాధికారి బి.గాయత్రి,టిఎస్‌సిపిఎస్‌ఈయు అధ్యక్షులు గంగాధరి మహేష్,కోశాధికారి గొల్లపల్లి మహేష్‌గౌడ్,బోగ శ్రీనివాస్,టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు బొల్లె చిన్నయ్య,రాష్ట్ర కార్యదర్శి బీమ పవన్‌కుమార్,నాయకులు సమియొద్దిన్,కర్నాకర్,తిరుపతి, ఫణిభూషన్,రాజన్న రవీంధర్,శేఖర్,లక్ష్మినర్సయ్య, రమేష్,హరికృష్ణ, విజయ్,సునీల్,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



తెలంగాణలో రైతులకు 3 గంటల ఉచిత కరెంటు ఇస్తే చాలు.కెసిఆర్ అనవసరంగా 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నాడు అనవసరంగా ఉచితాలు ఇవ్వొద్దని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ కూడలి వద్ద పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ నరసీరుద్దీన్,పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి,యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ శుఖూర్,ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కోలాపురం రమేష్,వార్డు సభ్యులు మొగిలి రాకేష్,దీకొండ చంద్రశేఖర్,సింగిల్ విండో డైరెక్టర్ పర్లపెల్లి ఆనందం పార్టీ ఉపాధ్యాక్షులు పర్లపెల్లి ప్రభుదాస్,నాయకులు బైరీ వెంకటీ,గజ్జెల నవీన్,చల్లా లక్ష్మణ్,లింగంపెల్లి నరేంధర్,కాయిత రాజు,దుబ్బాక నారాయణ,తైదల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దేవాలయ నిర్మాణానికి రూ.11 వేలు విరాళం

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండల నక్కలపేట గ్రామంలో నిర్మిస్తున్న మల్లన్న దేవాలయ నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందిన గంజాయిల చంద్రకాంత్ రూ.11 వేలు విరాళం అందించారు.కొందరు నాయకులు దాతల సాయంతో దేవాలయాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారు.అందులో భాగంగా పూణేలో వ్యాపారం చేస్తున్న నక్కలపేట గ్రామానికి చెందిన చంద్రకాంత్ తనవంతుగా ఇట్టి విరాళాన్ని నిర్వాహకులకు అందించారు.

## అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రజలు ఉచిత విద్యుత్ ఆలోచన కాంగ్రెస్ పార్టీదే

-24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం
-వరంగల్ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది
-ఉమ్మడి రాష్ట్రంలోని రాయితీలన్నీ కొనసాగిస్తాం
-రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్నీ వక్రీకరిస్తున్న బిఆర్ఎస్
-రుణమాఫీ చేయకుండా,వడ్డీ రాయితీ నిలిపివేసినందుకు ధర్నాలు చేస్తారా..?
-బిఆర్ఎస్ పార్టీ నిరసనలు చేపట్టడాన్ని తప్పుబట్టిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అన్ని వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉన్నదని,ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్‌పార్టీ అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. రైతుబంధు, ఉచిత విధ్యుత్‌పై కాంగ్రెస్‌పార్టీ విధానాన్ని ఎన్ఆర్ఐలతో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ వ్యవసాయరంగంలో ఉచిత విద్యుత్ ఏ మేరకు అవసరమో వివరిస్తే దాన్ని బిఆర్ఎస్ నాయకులు వక్రీకరించారని మాజీ మంత్రి,పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బిఆర్ఎస్ నాయకులు వక్రీకరించ డాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తప్పుబట్టారు. ఉచిత విద్యుత్ ఆలోచన కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. రైతుల ఆర్థిక భారం పడకుండా ఆదుకోవాలని సంకల్పంతో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభించామని,దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిఎంగా మొట్టమొదటి సంతకం ఉచిత విద్యుత్ ఫైలుపై చేశారని గుర్తు చేశారు. ఉచిత విద్యుత్ ఇస్తే బట్టలు ఆరేసుకోవాలని ఎద్దేవా చేసిన నాయకుల చెంప చెల్లుమనేలా వైఎస్ చేసి చూపెట్టాడని తెలిపారు. పదేళ్లపాటు రెండు దశల్లో 9గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్ఫార్మర్ వారీగా ఏ మేరకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే రైతులు రోడ్డెక్కితేగానీ రిపేర్ చేయలేదని గుర్తు చేశారు. తాను శాసనసభలో మాట్లాడి జగిత్యాలకు ప్రత్యేకంగా 200 ట్రాన్స్‌ఫార్మర్లు తెప్పించామని జీవన్‌రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పాలనలో పండించిన పంటను కల్లంకాడ తప్పా,తాలు లేకుండా కొనుగోలు చేశామని,ఏక మొత్తంలో రైతులకు రుణమాఫీ చేశామని,ఎన్నికల్లో వాగ్దానం చేయకపోయినా రైతుల విద్యుత్ బకాయిలు మాఫీ చేశామని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ పాలనలో క్వింటాళుకు రూ.5 కిలోలు కోతతో ప్రతిరైతు ఎకరానికి రెండు వేలు నష్టపోయారని,రైతుబంధు నెపంతో ఉమ్మడి రాష్ట్రంలోని విత్తన రాయితీ,వడ్డీ రాయితీ,వ్యవసాయ పరికరాలపై రాయితీ నిలిపి వేసిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుందని జీవన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో పేర్కొన్నట్లు రైతుబంధు పటిష్టంగా అమలు చేస్తామని చెప్పారు. 2400 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వరికి మద్దతు ధరకు అనుగుణంగా అదనంగా రూ.500 కల్పిస్తామన్నారు. రుణమాఫీ చేసినందుకు,వడ్డీ రాయితీ నిలిపి వేసినందుకు ధర్నాలు చేయమంటారా అని బిఆర్ఎస్ నాయకుల తీరుపై చురకాలంటించారు. విద్యుత్ యూనిట్‌కు రూ.4 ఉంటే,యూనిట్‌కు రూ.16 చొప్పున కొనుగోలు చేస్తూ రాష్ట్ర ప్రజలపై భారం వేస్తున్నారని జీవన్‌రెడ్డి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్,పిసిసి సభ్యులు గిరినాగభూషణం,టిపిసిసి నేత బండ శంకర్,డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య,బీర్‌పూర్ ఎంపిపి మసర్తి రమేష్,జున్ను రాజేంధర్,చందా రాధాకిషన్, కొండ్ర రాంచంద్రారెడ్డి,నవీన్‌రావు, లక్ష్మణ్‌రావు, చాంద్‌పాషా,మన్సూర్,నేహాల్,పుప్పాల అశోక్, మునీంధర్‌రెడ్డి,గుంటి జగదీశ్వర్,గుడిసె జితేంధర్ యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు,బీరం రాజేష్,మహిపాల్,లైసెట్టి విజయ్, అతాహుల్ల తదితరులు పాల్గొన్నారు.

## అగ్గిమల్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

-మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి
-సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేయాలి
-ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం మంగళవారం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు,ఎఎంసి డైరెక్టర్ కొత్త రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు హాజరై మాట్లాడుతూ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని,సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ధర్మపురి నియోజకవర్గంలోని గడపగడపకు చేరవేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి పక్షాల తప్పుడు ఆరోపణలను తిప్పికొడుతూ మనస్పర్థలు ఉంటే పక్కకు పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి పార్టీ కార్యకర్తలు అందుబాటులో ఉండి పనిచేయాలని, ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని అన్నారు.



అనంతరం బిఆర్ఎస్ గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు,ఎఎంసి డైరెక్టర్ కొత్తరెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాజీలేని పోరాటం చేసి,ఇప్పటి వరకు ప్రతి ఎన్నికల్లో గెలుపొంది ధర్మపురి నియోజకవర్గంలోని ప్రజల ఆశీస్సులు అందుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రివర్గంలో షెడ్యూల్డ్ కులాలు,ఆదివాసులు, బలహీన వర్గాల సంక్షేమ మంత్రిగా స్థానం సంపాధించిన కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని అన్నారు. అనంతరం సిఎంఆర్‌ఎఫ్ లబ్దిదారులైన పందిరి హరీష్ రూ.17 వేల 5 వందలు,మల్యాల పుష్పలత రూ.30 వేలు,మారం హరిప్రియ రూ.22 వేలు,కొక్కు తిరుపతి రూ.14 వేలు,కంకణాల జస్వంత్ రూ.24 వేల విలువగల చెక్కులను ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు,గ్రామ బిఆర్ఎస్ నాయకులు కొక్కు అంజి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఎంసి డైరెక్టర్ కొత్తరెడ్డి,బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ కొక్కు సురేష్,వార్డు సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు,గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాడమాస గోరింటాకు వేడుకలు

### పాల్గొన్న జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పురపాలక సంఘం,జగిత్యాల పట్టణ మహిళా సమాఖ్య,జిల్లా ఓటర్ అవగాహన నోడల్ కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన ఆషాడమాసం గోరింటాకు లేపన కార్యక్రమం స్థానిక మున్సిపల్ సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష,లత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోరింటాకు విశిష్టతను వివరించారు. అర్హులైన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని, ఓటర్ లిస్టులో మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే సంబంధిత బిఎల్వోను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పుర చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ నరేష్,డిఈ రాజేశ్వర్, మెప్మా ఎఈ శ్రీనివాస్‌గౌడ్,మహిళా కౌన్సిలర్లు,జగిత్యాల పట్టణ మహిళా సమాఖ్య సభ్యులు,మెప్మా రిసోర్స్ పర్సన్‌లు,మెప్మా డిఎంసి టిఎంసిసిఓలు తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వ పథకమే

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వ పథకమేనని, ఉచిత విద్యుత్‌కు పేటెంట హక్కు కాంగ్రెస్‌దేనని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆమెరికా ఎన్నారైల సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వాళ్ళు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఉచిత విద్యుత్ గురించి మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ వక్రీకరించిందని రేవంత్‌రెడ్డి విద్యుత్ కొనుగోళ్ళలో జరిగన అక్రమాలపై గురించి మాత్రమే మాట్లాడాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఉచిత విద్యుత్‌ను ప్రారంభించిందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. వైఎస్సార్ ఉచిత విద్యుత్ కోసం పోరాటం చేస్తుంటే కెసిఆర్, చంద్రబాబు ఇద్దరు వ్యతిరేకించారాని ఆ విషయాన్ని గురించి బిఆర్ఎస్ నాయకులు పునారాలోచించాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రైతు ప్రభుత్వమేనని రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఉచిత విద్యుత్‌కు కట్టుబడి ఉంటుందన్నారు. రేవంత్‌రెడ్డి అక్కడ విధాన పరమైన నిర్ణయాని ్న ప్రకటించలేదని, ప్రకటించాలంటే కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటిలో నిర్ణయం తీసుకుంటుందన్నారు. రైతులను తప్పుదోవ పట్టించడానికే కెటిఆర్ ఇలాంటి చీఫ్ పొలిటిక్స్ చేస్తున్నారాని మండిపడ్డారు. ఉచిత కరెంట్ విషయంలో కెటిఆర్ కావాలనే రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించి రైతులతో రాజకీయం చేస్తున్నాడాని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనే కోరుకుంటున్నారాని అందువల్లే ఇలా కక్షపూరితంగా కెటిఆర్ ప్రవర్తిస్తూన్నారాని తెలిపారు. ఇలాంటి కెటిఆర్ తప్పుడు ప్రచారాలను తెలంగాణ రైతులు ఎప్పుడూ నమ్మరని కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర నలుమూలల్లో దహనం అవటమనేది కపట రాజకీయానికి నిదర్శనమని తెలిపారు. మొదట బిఆర్ఎస్ ఇచ్చిన హామీలైన ఋణమాఫీలు, ఉచిత ఎరువులు అమలు చేయకుండా నమ్మించి రైతులను మోసం చేయడమే కాకుండా తరుగు పేరు మీద రైతులను నిలువునా దోచుకున్నారాని ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్క సంతకంతో ఋణమాఫీలు చేసి ఉచిత కరెంట్ అందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులకు చాలా నమ్మకం ఉందని బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు ఎన్ని సుయుక్తులు పన్నినా తెలంగాణాలో రైతులు మిమ్మల్ని ఆధికారంలో నుంచి దించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు తుమ్మల లింగారెడ్డి, రైతు నాయకులు ఏలేటి రాజరెడ్డి, బద్దం మహేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ కల్గిన దుకాణాలలో ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



లైసెన్స్ కల్గిన దుకాణాలలోనే ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు కొనుగోలు చేయాలని వ్యవసాయాధికారి లావణ్య తెలిపారు. మంగళవారం మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖిలు నిర్వహించారు. ఈమేరకు వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ వానకాలం పంటకు అవసరమగు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను రైతులు లైసెన్స్ కల్గిన దుకాణాలలోనే కొనుగోలు చేయాలన్నారు. డీలర్స్ ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు తప్పనిసరిగా స్టాక్ బోర్డు స్టాక్ రిజిష్టర్‌లో రోజువారి అమ్మకాలు నమోదు చేయాలన్నారు. నకిలి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొబడునని తెలిపారు.

## బంజారాల ఆధ్వర్యంలో ఘనంగా శీతల భవాని పూజ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామంలోని అందుబొందుల తాండలో బంజారా కుటుంబాలు శీతల భవాని పూజను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో విత్తనం నాటిన తర్వాత మంగళవారం రోజు బంజారా కుటుంబాలు శీతల భవాని పూజ జరుపుకుంటారు. వ్యవసాయం కోసం మంచి వర్షాలు కురవాలని, పంటలకు ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా ఆరోగ్య క్షేమం కోసం, ప్రకృతి మధ్యలో ఘనంగా శీతల పూజ జరుపుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలోనే సహపంక్తి భోజనాలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆత్మనగర్ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్, కార్యదర్శి నిజామోద్దిన్, తాండ నాయక్ గోపాల్, నాయకులు జక్మాల నాయక్, హరి నాయక్, చందా నాయక్, గంగాధర్ నాయక్, అమృత్ లాల్ నాయక్, ప్రతాప్, గంగాధర్, వినోద్, ప్రకాష్, లక్ష్మణ్, కపిల్, రాజేష్, రాందాస్, శేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలో లంబాడి తండా వాసుల ఆది దేవుడైన శీతల పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటిసి, గ్రామస్తులు, కుల సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కారించాలని అంబేద్కర్‌కు వినతి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

గ్రామపంచాయితీ కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఔట్‌సోర్సింగ్, జిపి కారోబార్లు, పారిశుద్ధ్య సిబ్బంది, నీటి సరఫరా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**-మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్**


మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని రేగుంటలో గల నర్సరీని, మారుతి నగర్ శివారులో నేషనల్ హైవే పక్కన మొక్కలు పెట్టే సమయంలో ఫిట్టింగ్ చేయు పనులను మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ నర్సరీలో పూల మొక్కలు, పండ్ల మొక్కలను పెంచాలని ఆదేశించారు. నర్సరీలో పనిచేసే సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని పనిలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యఉ తప్పవని తెలిపారు. డివైడర్ల మధ్యలో పూలమొక్కలు రోడ్డుకు ఇరువైపుల ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. నేషనల్ హైవే పైన మొదటి వరుసలో పూలమొక్కలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, మజీబ్, అనిల్, హరితహరం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన పల్లికొండ ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లికొండ భూమేష్‌లను మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్ గ్రామాల గంగపుత్ర సంఘాల సభ్యులు మంగళవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బట్టు రమేష్, కల్లెడ గంగారాజం, గొల్లపల్లి కిషోర్, బట్టు ఆశోక్, బటు ట వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బర్ధిపూర్‌లో ఇంటింటికి 3 మొక్కల పంపిణీ కార్యక్రమం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని బర్ధిపూర్ గ్రామంలో ప్రతి ఇంటికి 3 మొక్కలను మంగళవారం గ్రామ పంచాయితీ దగ్గర సర్పంచ్ సంగం సాగర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ మేరకు సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టి నీటిని అందించాలన్నారు. మొక్కల పెంపకంతో పర్యావరణంను పరిరక్షించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి వినయ్‌కుమార్, ఎఫ్ఎ సుమన్, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఎదుగుదల ఇష్టం లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల సంజయ్**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



రైతులకు ఉచిత విద్యుత దండగ 3గంటల పాటు విద్యుత్ సరఫరా సరిపోతుందని మాట్లాడి రైతన్నను కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్‌రెడ్డి అవమానించడం సరికాదని కుట్రపూరిత వాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల సంజయ్ ధర్నా నిర్వహించారు. ఈ మేరకు డా.సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ ని రైతులను అట్టడుగునకు తొక్కేయాలని చూస్తుందని గతంలో కాంగ్రెస్ పాలనలో ఏ రోజు రైతు సంక్షేమంను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు చాలా అవస్థలు ఎదుర్కొన్నారాని రైతులను అట్టడుగునకు తొక్కేయాలని చూస్తున్నట్లు తెలిపారు. రైతుని రాజుల చూస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని 24గం.ల ఉచిత విద్యుత్‌తో పాటు రైతు భీమా, రైతు బంధు పథకం వంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలి

**- ఆసుపత్రికి వచ్చిన రోగులకు ప్రేమతో వైద్యం అందించండి**

**- జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లా అసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందిస్తు వచ్చిన రోగులకు మర్యాదరపూర్వకంగా నడుచుకోవాలని అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. మంగళవారం జిల్లా ఆసుపత్రిలో అభివృద్ధి కమిటి చైర్మన్ న్యాలకొండ ఆరుణ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వైద్యులు నిరతరం అందు బాటులో ఉండాల న్నారు. సాధారణ ప్రసవాలు సంఖ్యను పెంచాలని ,సీజన్ వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండా లని అన్నారు కేసిఆర్ కిట్ ,న్యూటిషన్ కిట్ అందిచాలని అన్నారు. ృజిల్లా అసుపత్రికి లక్ష్య అవార్డు రావడం వైద్య సిబ్బంది పాత్ర కీలకం అన్నారు. అనంతరం ఆసుపత్రిలో నిర్మాణం జరుగుతున్న వార్డులను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరిండెంట్ మురళిదర్, మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ చంద్రశేఖర్, జడ్పిటిసి గట్ట మీనయ్య, ఆర్ఎంవో నాగరాజు, వైద్యులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లా అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని టిఎస్‌పిటిడిసి చైర్మన్ గూడూరి ప్రవిణ్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 2,13,14 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం బూత్ కమిటి అధ్యక్ష అద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుత్ను సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శప్రయమైనవి అన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత అతి తక్కువ సమయంలో ఎంతో పురోగతి సాదించడం ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి చేయడం అన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు మానేరు మంచి నీటి చేపల పెంపకం, నర్సింగ్ కాలేజి, అగ్రి కల్చర్ కాలేజి, జిల్లా అదునాతన జిల్లా గ్రంథాలయం, మర్కెట్ నిర్మాణం వంటి అబివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్ అగ్ర భాగన నిలిపడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, వార్డు ఇంచార్జి బొల్లి రామ్మోన్, నాయకులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారంకై జూలై 12న విద్యాసంస్థల బంద్

**బంద్‌కు పిలుపినిచ్చిన బిసి విద్యార్థి సంఘాలు**

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ బిసి సంక్షేమ సంఘం, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశా లలు, ఇంటర్ కళాశాలల బంద్‌కు పిలుపు నిచ్చినట్లుగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ తెలిపారు. విద్యారంగంలో నెలకొని ఉన్నఅనేక సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం విద్యారంగంపై అవలంభిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా జులై 12న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాల తరగతుల బహిష్కరణకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. త్రాగునీరు, మధ్యాహ్న భోజనం, బిల్లుల పెండింగ్, మూత్రశాలల వంటి కనీస మౌళిక సదుపాయాలు లేక త్రీవ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మన ఊరు మన బస్తీ, మన బడి పనులు తూతూమంత్రంగా ఉన్నాయని, ఇంటర్ విద్యార్థుకలు మధ్యాహ్నం భోజనం హామీగానే మిగిలిందని అన్నారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుండి ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్, 5,177 కోట్లు పెండిగ్‌లో ఉన్నాయని, కెజిబివి కళశాలలు స్వంత భవనాలు లేక అరారోక సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, భోజనంలో నాణ్యత లేక విద్యార్థులు అస్వస్థతకు గురౌతున్నారన్నారు. రాష్ట్రంలో టీచర్స్, లెక్చరర్ల పోస్టులకు ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన అన్నారు. బంద్ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజుల రమేష్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, అక్రమ మాలిక్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, మేకల అజయ్ ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షులు, మనీషా ఎస్ఎఫ్ఐ జిల్లాబాలికల కన్వీనర్, బచ్చుల వినోద్ ఎస్ఎఫ్ఐ, జిల్లా ఉపాధ్యాక్షులు, ఎన్జీవో రమేష్, సిపిఎం నాయకులు తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

## కార్డన్ సెర్చ్‌లో పత్రాలు లేని వాహనాలు స్వాధీనం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని సాయిరాం కాలనీలో మంగళవారం తెల్లవారు జామున సమయంలో మెట్‌పల్లి పోలీసులు కార్డెన్ సెర్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్డెన్ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని 55 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు మెట్‌పల్లి సిఐ మాట్లాడుతూ ఆకస్మాత్తుగా నిర్వహించే తనిఖీలు, తెల్లవారు జామున నిర్వహించే కార్డెన్ సెర్చ్, ఆపరేషన్లు సాధారణ పౌరులకు కొంత ఇబ్బందిగా అనిపించినప్పటికి అసాంఘిక శక్తులను వెలికి తీయడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బల్మూరి

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండలంలోని లక్ష్మాజిపల్లి, పాతర్లపల్లి గ్రామలలలో ఇటీవల మరణించిన నల్ల రాజిరెడ్డి, ఎలవేన మల్లయ్య, బైరెడ్డి రామకృష్ణారెడ్డిల కుటుంబాలను మంగళవారం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు హుజురాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బల్మూరి వెంకట్ పరామర్శించి వారిని ఓదార్చారు. వారి కుటుంబాలకు అన్ని వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్ధతు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో రాష్టవ్యాప్త సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ నేతలైన గంగాడి రాజిరెడ్డి, సాహెబ్ హుస్సేన్, మధుకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, పైడి కుమార్ లు మద్ధతు పలికారు.




## ఘనంగా ఎంపి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలో కరీంనగర్ ఎంపి బండి సంజయ్ జన్మదిన వేడుకలను పట్టణ బిజెపి అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపి జన్మదినం సందర్భంగా మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి మాజి రాష్ట్ర అధ్యక్షుడు ఎంపి బండి సంజయ్ ఎన్నో జన్మదినాలు జరుపోకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్, పార్లమెంట్ జూయింట్ కన్వీనర్ అడెపు రవీందర్, గూడూరి భాస్కర్, కమాలాకర్, కైలాష్ కుమార్, నరేష్, శ్రీనివాస్, రమేష్, మైసయ్య, మల్లేశం, రామకృష్ణ, రాజు, రాహుల్, కోడం శ్రీనివాస్, చేపూరి అశోక్, వేణు విశ్వనాథం, విజయ్, శ్రీదర్, శ్రీదర్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండలాధ్యక్షుడిని పరామర్శించిన రాష్ట్ర యువనాయకుడు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్‌మండలంలోని రాఘవపేట గ్రామంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ నానమ్మ తోట గంగవ్వ ఇటీవల మృతి చెందగా సోమవారం రాత్రి తోట శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్ కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, సర్పంచ్ నత్తి లావణ్య నర్సయ్య, బిఆర్ఎస్‌వి నియోజకవర్గ నాయకులు బైరి రవికుమార్ యాదవ్, నాయకులు బండి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

ఇల్లందకుంట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట గ్రామంలో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలిని నిర్వహించారు. కుటుంబ నియంత్రణ పాటించు - ప్రగతికి నూతన అధ్యాయం లిఖించు, చిన్న కుటుంబం - చింతలేని కుటుంబం, పరిమిత కుటుంబం - అపరిమిత ఆనందం, మేమిద్దరం - మాకు ఇద్దరు అను నినాదాలతో వైద్య సిబ్బంది ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ అధిక జనాభా అనర్థాలకు దారి తీస్తుందని, జనాభా పెరుగుదల వలన ఆహార కొరత ఏర్పడుతుందని, నిరక్షరాస్యత పెరుగుతుందని, ఆర్థిక భారం పెరుగుతుందని, వనరుల కొరత ఏర్పడుతుందని, నిరుద్యోగ సమస్య ఏర్పడుతుందని, మానవ వనరులు తగ్గిపోతాయని అన్నారు. కుటుంబ నియంత్రణతో దేశం పురోభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. అలాగే ఇద్దరు పిల్లలు కలిగి ఉన్న దంపతులు మగవారు వ్యాసెక్టమి, ఆడవారు ట్యూబెక్టమి ఆపరేషన్ చేయించుకొని జనాభాని అరికట్టాలని సూచించారు. స్వాతంత్ర్య అమృత మహోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దాం...కుటుంబ నియంత్రణను సంతోషకరమైన ఎంపికగా మారుద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, సిహెచ్ఒ వి.శ్యామల, ఫార్మసిస్ట్ రాజు, ఎల్‌టి సంజీవ్ కుమార్, స్టాఫ్ నర్సు మానస, ఎన్ఎమ్ సత్యమ్మ, రోజారాణి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని.. కొనసాగుతున్న నిరవదిక దీక్షలు

**- దీక్షలో పాల్గొన్న రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూరి వెంకట్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా తెలంగాణ గ్రామపంచాయితీ ఉదోగ్య, కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా చేపట్టిన నిరవదిక దీక్షలు నేటికి వారం రోజులకు చేరుకున్నాయి. హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమాలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో వందలాది మంది పంచాయితీ కార్మికులు గ్రామాలలో స్థానిక పంచాయితీల వద్ద, మండల కేంద్రాలలోని ఎంపిడివో కార్యాలయాల ముందు నిరవదిక దీక్ష కొనసాగిస్తున్నారు. మంగళవారం జమ్మికుంట మండల పంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవదిక దీక్షలకు రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బల్మూరి వెంకట్ దీక్షలో పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు. పంచాయితీ కార్మికులు ఏళ్ల తరబడి అతి తక్కువ వేతనాలకు వెట్టి చాకిరి చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వారిని గుర్తించాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ సంతోషం పంచాయితీ కార్మికుల్లో లేదని బల్మూరి వెంకట్ ఆవేదన వ్యక్తం చేసారు. కార్మికుల న్యాయమైన కొర్కెలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వెంకట్ డిమాండ్ చేసారు. పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలని, పిఆర్సీలో నిర్ణయించిని మినిమం బేసిక్ పే 19వేల రూపాయలను వేతనంగా చెల్లించాలని జీవో 60 ప్రకారం స్వీపర్లకు 15600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు 19500 చెల్లించాలని వెంకట్ డిమాండ్ చేసారు. కార్మికులకు ప్రమాదం సంభావిస్తే వారి కుటుంబానికి 10లక్షల నష్టపరిహారాన్ని



ప్రభుత్వమే ఇవ్వాలి. పోస్టు ఆఫీస్ భీమా పథకం కింద చెల్లించాలని వెంకట్ డిమాండ్ చేసారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30వేల రూపాయల ఆర్థికంగా సహాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇన్సూరెన్స్ పథకాన్ని 5లక్షలకు పెంచాలని వెంకట్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో నిరవదిక సమ్మె చేపట్టిన ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. గతంలో పలుమార్లు పంచాయితీ కార్మికులు సమ్మెలు చేసినప్పుడు ప్రభుత్వం పలు డిమాండ్లను అమలు చేస్తామని ఒప్పుకుని ఈరోజు వరకు అమలు చేయకపోవడం ప్రభుత్వ పాలన నిర్లక్షానికి నిదర్శనమని అన్నారు.

**కంపు కోడుతున్న గ్రామాలు : కొత్తూరి మల్లయ్య**



గత వారం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్మికులు వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ జెఏసి ఆధ్వర్యంలో సమ్మె చేపట్టడంతో గ్రామాలలో మురికి కాలువల శుద్దిలేక, వీదులను ఊడ్చేవారు లేక, వీది లైట్లు వేసే వారు లేక, పంపు డ్రైవర్లు అందుబాటులో లేక అనేక గ్రామాలలో ప్రజలు ఇబ్బందుల కు గురవుతున్న మా సమస్యలను పట్టించుకోవడం లేదని శ్రీరాములపల్లికి చెందిన పంచాయితీ కార్మికుడు కొత్తూరి మల్లయ్య తన ఆవేదన వ్యక్తం చేసారు.


**అసలే వర్ష కాలం సీజనల్ వ్యాధులు ప్రబలే రోజులివి**



శ్రావణమాసం రాబోతుంది. పారిశుద్య పనులు లేక గ్రామాలు కంపుకోడు తున్నాయని, మేము 30సంవత్సరాలుగా ఎట్టికి పనిచేస్తున్నామని, చాలిచాలని జీతాలతో తమ కుటుంబాలను సాదుకుంటున్నామని, ధనిక రాష్ట్రం అంటున్న మన ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేసి మాకు సాలే అంత బువ్వ పెట్టాలని, మా డిమాండ్లను నెరవేర్చాలని పంచాయితీ కార్మికుడు కె మొగిలి తన ఆవేదన వ్యక్తం చేసారు.

# మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో రెస్క్యూ పోటీల నిర్వహణపై సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్‌లో జాతీయ రెస్క్యూ పోటీల నిర్వహణపై మంగళవారం జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురవయ్య, ఏరియా జిఎం ఎ.మనోహర్, జిఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.సాంబయ్య సమావేశం నిర్వహించారు. ఈ నెల 7న హైదరాబాద్‌లో జరిగిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, డిఎంఎస్, సంస్థ డైరెక్టర్లతో అధికారులోత నిర్వహించిన సమావేశంలో దేశ వ్యాప్త బొగ్గు గనులు, లోహ గనులకు సంబంధించిన రెస్క్యూ జట్లకు జాతీయ స్థాయిలో నిర్వహించే వార్షిక పోటీలను ఈ సారి తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో పోటీల ఏర్పాట్ల నిర్వహణపై సమావేశమై చేయాల్సిన పనులను నిర్ణయించారు. ఈ నవంబర్ 27వ తేదీ నుంచి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లోనూ, 7ఎల్ఇపి గనిలోనూ ఐదు రోజుల పాటు ఈ రెస్క్యూ పోటీలు ఉంటాయని, ఈ పోటీల్లో కోల్ ఇండియా అనుబంధ బొగ్గు కంపెనీలు, ఆతిథ్య సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌తోపాటు యురేనియం కార్పొరేషన్ ఇండియా, హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌తోపాటు యురేనియం కార్పొరేషన్ ఇండియా, హిందు స్థాన్ జింక్ లిమిటెడ్, హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ మొదలైన 10 సంస్థల నుంచి సుమారు 25 జట్లు పాల్గొనబోతున్నాయని వారు తెలిపారు. సింగరేణి సంస్థ



ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలలో పాల్గొనడానికి వస్తున్న వారికి అతిథులకు డిఎంఎస్ అధికారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని వారు అన్నారు. ఈ సమావేశంలో డిజిఎం సివిల్ ధనుంజయ, మైన్స్ రెసూ ్క్య స్టేషన్ సూపరింటెండెంట్ మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల యూత్ కన్వీనర్‌గా

# రాంచందర్‌రెడ్డి నియామకం

**- శాలువాతో సన్మానించిన మంత్రి కొప్పుల ఈశ్వర్**




**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల యూత్ కన్వీనర్‌గా ఎన్నికైన కిష్టంపేట రాంచందర్‌రెడ్డి కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూత్ కన్వీనర్‌గా ఎన్నికైన కిష్టంపేట రాంచందర్‌రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్. తన ఎన్నికకు కృషి చేసిన గొల్లపల్లి మండల బిఆర్ఎస్ నాయకులకు రాంచందర్‌రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య, జెడ్పిటిసి గోస్కుల జలేంధర్, పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్, బిఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు అవారి చందు, సింగిల్ విండో డైరెక్టర్, అడ్వైజరీ కమిటీ మెంబర్ క్యాతం రవీంధర్‌రెడ్డి, బొంకూర్ సర్పంచ్ కందుకూరి సత్తన్న, అడ్వైజరీ కమిటీ మెంబర్ చిలుకమారి శ్రీనివాస్, మండల యూత్ ఉపాద్యాక్షుడు కూన రాజేంధర్, గొల్లపల్లి మండల టౌన్ యూత్ అధ్యక్షులు ముస్కు రాజశేఖర్‌రెడ్డి, గొల్లపల్లి మండల యూత్ ఉపాద్యాక్షుడు మాటేటి తిరుపతి, ఫార్మర్ ప్రొడక్షన్ కంపెనీ చైర్మన్ నర్సింహారెడ్డి, ఇబ్రహీంనగర్ గ్రామ యూత్ మెంబర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామక తుది జాబితాపై అభ్యంతరాలుంటే జులై 15లోగా తెలపాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఒప్పంద ఉద్యోగ నియామక ప్రొవిజనల్ లిస్ట్‌పై అభ్యంతరాలు ఉంటే జులై 15లోగా తెలపాలని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ మంగళవారం ఒక ప్రకనటలో తెలిపారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయో వృద్ధుల శాఖ, పెద్దపల్లి జిల్లా పరిధిలో గల మహిళా సాధికారత డిస్ట్రిక్ట్ హబ్‌లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగ నియామకానికి అర్హులైన వమిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, మెరిట్ ఆధారంగా ఫైనల్ మెరిట్ లిస్ట్ తుది జాబితాను అలాగే సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయం నోటీస్ బోర్డులో ప్రదర్శించడం జరిగిందని, ఆ జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే జులై 15లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రూమ్ నెంబర్ 114లో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా సంక్షేమాధికారి తెలిపారు.

# అధికారులు చట్టాల గురించి అవగాహన కల్పించాలి

**- అట్రాసిటీ కేసులను చట్ట ప్రకారంగా పారదర్శకంగా విచారణ చేపట్టాలి**
**- కేసులు త్వరగా పరిష్కరించి,బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి**
**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అట్రాసిటీ కేసులను చట్ట ప్రకారంగా పారదర్శకంగా విచారణ చేపట్టాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం రోజున సమీకృత కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ



ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులపై కేసులు నమోదు చేయడం, త్వరితగతిన విచారణ చేపట్టి దోషులపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టడం జరుగుతుందని, విచారణ అధికారులకు సహకరించాలని, బాధితులకు ఆర్థికసాయం అందించడం జరుగుతుందని అన్నారు. యువత చెడు అలవాట్ల బారిన పడకుండా చట్టం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్థానికంగా ఉన్న యువ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, పోలీసు అధికారుల సహకారంతో సామాజిక దృక్పథంతో నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 262 కేసులకు గాను 2.27 కోట్ల పరిహారం చెల్లింపునకు గాను, 47 మందికి రూ. 54.37 లక్షలు చెల్లించడం జరిగిందని, మిగితా 215 కేసులను రూ. 1.73 కోట్లు చెల్లించవవలసి ఉందని తెలిపారు. బడ్జెట్ కోసం ఆర్థిక శాఖ మంత్రి, కార్యదర్శులను కలిసి నిధులు మంజూరుకు కోరతామని తెలిపారు. సివిల్ రైట్స్ డే లను నిర్వహించాలని అన్నారు. హత్య కేసులకు సంబంధించిన కుటుంబాల బాధితులకు కోరిన విధంగా సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యాలయాల్లో డ్రాప్ అవుట్‌లు లేకుండా చూడాలని అన్నారు. బాధితులకు ప్రభుత్వపరంగా సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారానికి చట్ట ప్రకారం విచారణ వేగవంతం చేయాలని, ఫాల్స్ కేసులు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. 215 మంది బాధితులకు 1.73 కోట్ల ఆర్థికసాయం అందించేందుకు



నిధుల కోసం ప్రభుత్వానికి కోరడం జరిగిందని తెలిపారు. కేసుల ప్రాధాన్యతకు అనుగుణంగా పరిహారం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, హత్యకు గురై మరణించిన కుటుంబాల వారికి ఉపాధి, ఇళ్లు, వ్యవసాయ భూములు మంజూరు చేయాలని పలువురు సభ్యులు కోరారు. ఎస్పీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ కేసుల విచారణ చేపడుతున్నామని, అవసరమైన దృవపత్రాలు సేకరిస్తున్నామన్నారు. కళారూపాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, ఆర్డీవోలు మాధురి, వినోద్‌కుమార్, డిఎస్పీలు రవీంధర్‌రెడ్డి, రాజశేఖర్, డిఎస్‌సిడివో రాజ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రెండవ సుందర నగరంగా కరీంనగర్

- శివారు కాలనీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- 1.90లక్షలతో అభివృద్ధి పనులకు మంత్రి గంగుల భూమిపూజ
- పనులన్నీ నెల రోజుల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశం

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ నగరపాలక సంస్థ 18వ డివిజన్ రేకుర్తి వెంకటేశ్వర కాలనీలో 1 కోటి 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి బీసి సంక్షేమ పౌరసఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు. డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రికి డివిజన్ వాసులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తెలంగాణలో కరీంనగర్‌ను రాష్ట్రంలో రెండవ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. నగరపాలక సంస్థలో విలీనం అయిన డివిజన్‌ల అభివృద్ధికి కృషి చేస్తుందని వెల్లడించారు. రేకుర్తి గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు అభివృద్ధికి చోచుకోలేదని, రేకుర్తి 18, 19 డివిజన్ల అభివృద్ధికి అత్యధికంగా నిధులు కేటాయించాలని అన్నారు. పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ప్రారంభించిన పనులన్నీ నెల రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి



తేవాలన్నారు. కరీంనగర్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సుధగుని మాధవి కృష్ణ గౌడ్, ఏదుల్ల రాజశేఖర్, వి.రాజేందర్‌రావు, భూమా గౌడ్, జంగిలి సాగర్ దీండిగాల మహేష్, గుగ్గిళ్ల శ్రీనివాస్, తుల బాలయ్య, భారసా నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీద్, నరేష్ డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో లియోక్లబ్ ఇన్‌స్టాలేషన్

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నూతన లియోక్లబ్ పాలకవర్గ ప్రమాణీకరణోత్సవంలో ముఖ్యఅతిథిగా మల్టిపుల్ లియో క్లబ్స్ చైర్మన్, లయన్ కె.గోవిందరాజ్ హాజరై మాట్లాడుతూ.. లియో ఉద్యమం ద్వారా నేటి కళాశాల, పాఠశాల యువతలో వ్యక్తిత్వ వికాసంలో పాటు పలు నైపుణ్యాలను అలవర్చుకునే సదవకాశం లియో విద్యార్థులకు ఉంటుందని అన్నారు. డిజిటల్ యుగంలో అపరిమిత పోటీతో పాటు అద్భుత అవకాశాలు కూడా ఆహ్వానిస్తున్నాయని, కాలానుగుణంగా వచ్చిన అవకాశాలను చేజిక్కించుకున్న యువత మాత్రమే విజయశిఖరాలు చేరతారని గోవిందరాజు యువతకు ఉద్బోదించారు. కమ్యూనికేషన్, ప్రాబ్లమ్ సాల్వింగగ్, క్రిటికల్ థింకింగ్ లాంటి ఆధునిక ప్రాధాన్య నైపుణ్యాలు పెంచుకోవడానికి లియో క్లబ్బులు అపూర్వ వేదికలుగా ఉపకరిస్తాయని వివరించారు. నూతన లియో కార్యవర్గాన్ని ప్రతిష్టిస్తూ జిల్లా రెండవ ఉప గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాములు మాట్లాడుతూ.. లియో క్లబ్బులో చురుకుగా సేవలు అందించే యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయని తెలిపారు. ఆల్ఫోర్స్ డిగ్రీ కళాశాల లియో క్లబ్ అధ్యక్షురాలిగా లియో నాయిని ప్రణవి, కార్యదర్శిగా లియో వై.పావని, కోశాధికారిగా టి.లక్ష్మీప్రసన్న, ఉపాధ్యక్షులు, సహ కార్యదర్శులు, డైరెక్టర్లు పదవి ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఇటీవల రాష్ట్ర మల్టీపుల్ స్థాయిలో పలు బహుమతులు గెలుపొందిన అల్ఫోర్సన లియో విద్యార్థినిలకు లయన్ గోవిందరాజ్ బహుతులు



ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ చైర్మన్ లయన్ వి.రవిందర్‌రెడ్డి, డిసిఎస్ లయన్ మంద వెంకటరమణారెడ్డి, జిల్లా అదనపు కార్యదర్శి లయన్ కెప్టెన్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, శాతవాహన క్లబ్ అధ్యక్షులు లయన్ యాదగిరి శేఖర్‌రావు, లియో జిల్లా చైర్మన్ లయన్ బూర శ్రీనివాస్, జెడ్‌సి సంపత్ కుమారిలు మాట్లాడి లియో సభ్యులకు మార్గదర్శనం చేయగా జెడ్‌సి లయన్ రావికంటి కృష్ణకిషోర్, కార్యదర్శి లయన్ ఏ.లక్ష్మారెడ్డి, కోశాధికారి లయన్ కోట సత్యం, లయనం మేచినేని సత్యనారాయణరావు, కళాశాల సమన్వయ కర్త గోలి శ్రీనివాస్, లియో రవిరాజ్, జిల్లా లియో అధ్యక్షురాలు మస్కాన్ ఫాతిమా, పూర్వ అధ్యక్షులు వైష్ణవితో పాటు 200 మంది లియో సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది రైతు వ్యతిరేక విధానం

- రేవంత్, చంద్రబాబు ఇద్దరు గురు శిష్యులే
- మొన్న ధరణి వద్దన్నారు, ఇప్పుడు మూడు గంటల కరెంటు చాలు అంటున్నారు
- పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై గంగుల మండిపాటు

**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు రద్దు చేయాలన్న రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మండిపడ్డారు. కరీంనగర్ భారత రాష్ట్ర సమితి నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై కరీంనగర్ బిఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ చౌక్‌లో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మని స్థంభానికి ఉరి వేసి నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. బిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని, కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. పీసీసీ చీఫ్ రేవంత్ మాట్లాడిన మాటలు అన్ని చంద్రబాబు మాట్లాడించినవే అని అన్నారు. చంద్రబాబు రేవంత్‌రెడ్డి ఇదరు గురు శిష్యులే నని, మరోసారి తెలంగాణపై ఇంకా విద్వేసాన్ని చూపిస్తున్నారని, గతంలో మూడు గంటల కరెంట్ కాంగ్రెస్ ఇచ్చినప్పుడు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేసారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తామని చెప్పకనే చెబుతున్నారని ఏద్దేవా చేసారు. అలాంటి కాంగ్రెస్‌కి మూడు సీట్లు మాత్రమే ఇవ్వాలని రైతులను కోరారు. తెలంగాణ వచ్చినాక రైతుల ఆత్మహత్యలు తగ్గాయని, పక్కరాష్ట్రాలకు తెలంగాణ కరెంట్ తరలించేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నదని అన్నారు. అలాంటి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో గుడ్డి దీపాలే దిక్కు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్



పాలించే కర్ణాటకలో కరెంట్ కూడా సరిపడా ఇవ్వడం లేదని వెల్లడించారు.

**తెలంగాణ రైతంగంపై కాంగ్రెస్ కక్ష కట్టింది..:** ఓవైపు బీజేపీ వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని అంటుంటే, మరోవైపు కాంగ్రెస్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వద్దు అని రైతుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని, 70 ఏళ్ల పాలనలో రైతులకు కాంగ్రెస్ ద్రోహం చేసిందని, దేశానికి అన్నం పెట్టేలా తెలంగాణ రైతులు ఎదగాలని, 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తెలంగాణలో పచ్చదనం చూసి రేవంత్‌రెడ్డి కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, కరీంనగర్, దూర్షెడ్ ఫ్యాక్స్ చైర్మన్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, గొనె నర్సయ్య, తిప్పర్తి లక్ష్మయ్య, పిల్లి శ్రీలత మహేష్ గౌడ్, టిఆర్ఎస్ యూత్ నగర అధ్యక్షులు కుల్దీప్ వర్మ, మంద రాజమల్లు కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు, వ్యాస రచన పోటీలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** విద్యార్థులకు జనాభా, దేశ అభివృద్ధి పట్ల దాని ప్రభావాన్ని తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉందని, వాటి పెరుగుదలకు గల కారణాలను విస్తృతంగా ప్రచారం చేసినట్లయితే దానిని అరికట్టవచ్చిని, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్ ఇ-టెక్నో స్కూల్‌లో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి వ్యాస రచన పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ పోటీలలో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారి భావాలను పదాల రూపంలో, చిత్రల రూపంలో వ్యక్తపరచడం ద్వారా నూతన ఉత్సాహం పెరిగిందని చెప్పారు. అద్భుతమైన ప్రదర్శన కనబర్చిన వారికి బహుమతులను, మెరిట్ సర్టిఫికెట్లను పంచడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో దిగ్విజయనేత ఎంపీ బండి సంజయ్

- ఎంపి బండి సంజయ్ జన్మదిన వేడుకల్లో బిజేపీ శ్రేణులు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీలో అతి సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర అధ్యక్షునిగా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎదిగిన తీరు, ప్రజా ఆశీస్సులతో కార్పొరేటర్ నుండి నేడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా కొనసాగుతున్న బండి సంజయ్‌కుమార్ క్షేత్రస్థాయిలో దిగ్విజయ నేత అని బీజేపీ శ్రేణులు కొనియాడారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, బిజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో గల అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయులు మాట్లాడుతూ.. ఎంపీ బండి సంజయ్‌కుమార్ పార్టీలో రాణించిన తీరు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా, ఆదర్శనీయంగా నిలుస్తుందన్నారు. ముఖ్యంగా బండి సంజయ్‌కుమార్ తనదైన శైలిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని, ఎంపీగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఇలాంటి జన్మదినోత్సవాలు నిండు నూరేళ్లు జరుపుకొని, పార్టీలో, ప్రజాక్షేత్రంలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కటకం లోకేష్, భోగ విజయ్‌భాస్కర్, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసపల్లి మహేష్, బొంతల కళ్యాణ్ చంద్ర, పాదం శివరాజ్, చిట్టిబాబు, ఆకుల నరేష్, బండ రమణారెడ్డి, ప్రసాద్, జాడి బల్‌రెడ్డి, సుధాకర్ పటేల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# చిగురుమామిడి మండల ఉత్తమ ఏఎన్ఎం గా ధనలక్ష్మి

- ప్రభుత్వాసుపత్రిలో వంద శాతం ప్రసవాల కృషిలో భాగంగా
- కుటుంబ నియంత్రణ ఆఫరేషన్ల కోసం ప్రత్యేక శ్రద్ద కనబర్చడం

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో చిగురుమామిడి మండల ఉత్తమ ఏఎన్ఎం గా ముదిమాణిక్యం గ్రామ ఆరోగ్య ఉప కేంద్రంలో పని చేస్తు, ఉత్తమ వైద్య ఆరోగ్య సేవల్ని అందిస్తున్న ఏఎన్ఎం గంగిశెట్టి ధనలక్ష్మి, ఉత్తమ ఏఎన్ఎం గా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి చేతుల మీదుగా అవార్డు (ప్రతిభా ప్రశంసా పత్రం) తీసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్ తెలిపారు. వీరు మాట్లాడుతూ ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వాసుపత్రిలో అత్యధిక ప్రసవాలు, పిల్లలకు ఆరోగ్య టీకాలు, ప్యామిలీ ప్లానింగ్ కుటుంబ నియంత్రణ ఆఫరేషన్లు చేయించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, కృషి చేయడంలో అత్యంత ప్రతిభ కనబరిచినందుకుగాను ధనలక్ష్మికి మండలంలో ఉత్తమ ఏఎన్ఎం గా అవార్డు రావడం సంతోషకరమని వైద్యాధికారి ధర్మనాయక్, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు అభినందించారు. ఈ సందర్భంగా చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్ఎంలు, ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్, ఎంపిటీసీ, ఉపసర్పంచ్, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కరోనా కష్ట కాలంలో ఏఎన్ఎం గా వీరు గ్రామానికి అందించిన సేవల్ని ముదిమాణిక్యం గ్రామస్థులు నేటికి మరిచిపోలేమని అంటున్నారు.

# ఎస్సీ వర్గీకరణపై మాట ఇచ్చారు... బిల్లు అమోదించండి

**ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ, పిఎంకు వినతి పత్రం అందజేత**

జమ్మికుంట, ప్రభాతవార్త:



నాటి ఉమ్మడి రాష్ట్రం మొదలుకుని నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత ఇంత వరకు ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తత్సారం చేస్తున్నదని రేపు జరగబోయే వర్షకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలని కోరుతూ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరట సమితి (ఎమ్మార్పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, భారత ప్రధాని నరేం ద్రమోడికి కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి సమక్షంలో రెండు రోజుల క్రితం వినతి పత్రం అందజేసినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. 1994 జూలై 7న ఎమ్మార్పిఎస్ ఆవిర్భావించిన తర్వాత 2000 సంవత్సరం నుండి ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమలు చేయాలంటూ ఎమ్మార్పిఎస్ ఎన్నో ఉద్యమాలను చేపట్టిన విష యాన్ని మందకృష్ణ తన వినతి పత్రంలో పేర్కొన్నారు. అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇప్పటి తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల చం ద్రశేఖర్ రావు ఎస్సీల వర్గీకరణ చేయలంటూ అసెంబ్లీలో తీర్మాణం చేసి పంపించడం జరిగిందన్నారు.

2016 నవంబర్ 27న హైద్రబాద్‌లో జరిగిన మాదిగల ధర్మ యుద్దం బహిరంగ సభకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరుకావడం జరిగిందని, బిజెపి సిద్దాంతకర్త ధీన్‌ధయాళ్ సిద్దాంతం ప్రకారంగా అట్టడుగు వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందలన్న నియమం మేరకు ఎస్సీ వర్గీకరణకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. 2014లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమెదిస్తామని, అప్పుడు హైద్రాబాద్‌కు వచ్చిన మోడి హామీ ఇచ్చిన విషయాన్ని మందకృష్ణ మాదిగ ప్రధాని దృష్టికి తీసుకువచ్చినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. దేశవ్యాప్తంగా ఎస్సి వర్గీకరణ కోసం చాలా రాష్ట్రాలు అసె ంబ్లీలో బిల్లులు ఆమోదించి కేం ద్రానికి పంపారని, తెలంగాణ రాష్ట్రంలో 80లక్షలకు పైచిలుకుగా ఉన్న దళితులలో 60లక్షల మంది మాదిగలు, 20లక్షల మంది మాలలు అన్నదమ్ముల్లాగా కలిసి ఉంటున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీలకు లోబడి రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల లోపే ఎస్సి వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించాలని ప్రధాని మోడికి విన్నవించినట్లు తెలిపారు.

# రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

**మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతుల పట్ల చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని,రైతులకు వెంటనే ఆయన క్షమాపణచెప్పాలని రాష్ట్ర సాంస్కృతిక సారధి ఛైర్మన్ ,మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు.మంగళవవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ టీడీపిపాలనలో పెంచిన కరెంట్ బిల్లులు తగ్గించాలని,కరెంట్ కోతలు విధిస్తున్నారని రైతులు ఆత్మహాత్యచేసుకున్నారని తెలిపారు. కరెంట్ ఇవ్వాలని అడిగిన పాపానికి బషీర్‌బాగ్ లో రైతులను కాల్చీ చంపిన నీచ చరిత్ర టీడీపిదని,అందుకే తెలంగాణ రాష్ట్రం రావాలని కేసీఆర్ తన పదవికి రాజీనామా చేసి,తెలంగాణ జెండా ఎత్తి పెట్టినటువంటి రోజును గుర్తు చేశారు.తెలంగాణలో 2014లో కేసిఆర్ ముఖ్యమంత్రిగా మొదటి సంతకమే రైతులకు 24 గంటల కరెంట్ ఫైల్‌పై సంతకం పెట్టారని వివరించారు.రైతుల్లో దేవున్నిచూసినటువంటి తొలి ముఖ్యమంత్రి కూడా మన కేసీఆర్ అని,రైతులకు 24గంటలు ఉచిత కరెంట్‌తో పాటుగా,సాగునీరు, పెట్టుబడి,రైతుభీమా,ఇస్తూ రైతు సంక్షేమమే తెలంగాణ సంక్షేమంగా కేసీఆర్ బావిస్తున్నారని స్పష్టం చేశారు.తెలంగాణలో రైతులంతా సంతోషంగా ఉంటే ఓర్వలేని రేవంత్‌రెడ్డి రైతులకు ఉచిత 24 గంటల కరెంట్ ఇవ్వద్దని,కేవలం మూడు గంటలు ఇస్తేనే చాలు అంటూరైతులను అవమాన పరచడమే కాకుండా మళ్ళీ రైతులు ఆత్మహాత్య చుసుకునే విధంగా అనుచితంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు.మొదటి నుండి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని అడ్డుకోవడానాకి నాడు తెలంగాణ బిడ్డల మీదనే చంద్రబాబు తొత్తుగా మారి తుపాకి ఎక్కుపెట్టి తెలంగాణ ఉద్యమాన్ని అడ్డుకున్నారని రసమయి మండిపడ్డారు.పార్టీ మారిన రేవంత్‌రెడ్డి గుణాలు మాత్రం మార్చుకోలేదని,మేక వన్నె పులిలా,రంగులు మార్చిన ఊసరవెల్లిలా ఉన్నాడని ఎద్దేవా చేశారు.మానకొండూర్ నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో రేపు,ఎల్లుండి రెండు రోజుల పాటు బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రేవంత్ రెడ్డి,దిష్టి బొమ్మల దహనం,పిండ ప్రదానం లాంటి నిరసన కార్యాక్రమాలు చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే రసమయి పిలుపు నిచ్చారు.

# నిధుల మంజూరు హర్షిస్తూ బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

**నాయకుల బైక్ ర్యాలీ-కెసిఆర్, కెటిఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

నాల్గు లైన్ల రోడ్డు విస్తర్ణకు నిధులు మంజూరు చేయడాన్ని హర్షిసూ గంభీరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం సంబరాలు జరిపారు. గంభీరావుపేట మండలం పెద్దమ్మ నుండి మండల కేంద్రం వరకు మూడు కిలోమీటర్ల నాల్గు లైన్ల రహదారి విస్తర్ణకు ప్రభుత్వం రూ. 30 కోట్ల నిధులు మంజూరు చేయగా, బీఆర్ఎస్ నాయకులు నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధ్భంగా గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు మాట్లాడుతూ నాల్గు లైన్ల రహదారికి నిధులు మంజూరు చేసిన మంత్రి కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నిధుల మంజూరుతో మండల కేంద్రంలో రూపురేకలు మారుతాయన్నారు. కెటిఆర్ కృషితో రానున్న రోజుల్లో మండల కేంద్రంలో కనివిని ఎరుగని తీరున అభివృద్ధి జరుగనున్నట్లు వెల్లడించారు. మండల కేంద్రంలో డబుల్‌బెడ్ రూం ఇండ్లు, మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణాలు పూర్తయినట్లు వివరించారు. లింగన్నపేట హై లేవల్ బ్రిడ్జీ నిర్మాణానికి రూ. 13.5 కోట్లు మంజూరయినట్లు తెలిపారు. పూర్తయిన అభివృద్ధి పనులు, మంజూరయిన అభివృద్ధి పనులకు మంత్రి కెటిఆర్ చేతుల త్వరలో ప్రారంభించుకోనున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్



మండల,పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, పెద్దవేని వెంకటి, కొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షులు భూపతి సురేందర్, వైస్ ఎంపీపీ దోసల లత, ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, నాయకులు దయాకర్‌రావు, సురేందర్‌రెడ్డి గంద్యాడపు రాజు, కమ్మరి రాజరాం, అక్కపల్లి బాలయ్య, ఎండి మజారు, రెడ్డిమల్ల రాజనర్సు, లింగంయాదవ్, పిట్ల శ్రీమతి, బాల్‌కిషన్‌రావు, జంగంపల్లి శేఖర్‌గౌడ్, శివయ్యలతో పాటు పలువురు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## నేత్రదాత సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:



మంగళవారం ఓదెల మండలంలో నేత్రదాత బొంగోని మొగిలయ్య గౌడ్ సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ఓదెల మండల అధ్యక్షులు డాక్టర్ వేణు ఆధ్వర్యంలో నిర్వహించి, కుటుంబ సభ్యులకు అతిధులు లింగమూర్తి (రిటైర్డ్ ఎంఈఓ) చేతుల మీదుగా భార్య అనసూర్య, కుమారుడు, కోడలు, కుమార్, శీరీష, కుమార్తె, అల్లుడు రజిత తిరుపతి కు జ్ఞాపికను అందజేసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణు అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలసాని సంతోష్ గౌడ్, శ్రీరాముల శ్రీనివాస్, మార్క కొమురయ్య, బొంగోని సదానందం లు పాల్గొని కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. సమాజ హితాన్ని కోరి నేత్రదానం చేసిన దాత కుటుంబానికి అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, డాక్టర్ భీష్మాచారి, వాసు, సారంగం, పృథ్వీ, లయన్ విజయలక్ష్మి, కళావతి, త్రివేది అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎంపి బండి జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, జాతీయ కార్యవర్గ సభ్యుడు బండి సంజయ్ జన్మదిన వేడుకలు మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి నేతలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... ఎంపి మరిన్ని పదవులు పొంది శతాధిక జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా నేతలు నర్సింహా రాజు, నరేష్, పెద్ది మల్లారెడ్డి, సర్పంచ్ ఎనగంటి విజయ్ శ్రీనివాస్, మండల నేతలు ఉడుత కుమార్, ప్రశాంత్ పటేల్, రవీందర్, గోపినాథ్ తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## ఆరవ రోజుకు చేరిన కార్మికుల నిరవధిక సమ్మె

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సమస్యల పరిష్కారానికై పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారంతో ఆరవ రోజుకు చేరుకుంది. మండల వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు గంభీరావుపేట మండల కేంద్రంలో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఉదయం లేచిన నుండి మొదలుకొని గ్రామాల్లో ఎన్నో పనులు చేసే తాము సమస్యల పరిష్కారానికై ఆరు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న నాయకులు కాని, అధికారులు కాని ఇప్పటివరకు ఎవ్వరు తమను పట్టించుదకోవడం లేదని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైన ప్రభుత్వం కార్మికుల సమస్యలను సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని కార్మికులు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు మంగళవారం ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు కొట్లాడి పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో సిఎం కెసిఆర్ నేతృత్వంలోఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. రైతే రాజుగా భావించిన కెసిఆర్ ప్రభుత్వంలో అన్నదాతకు అండగా నిలవాలని, ఉచితంగా 24గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేస్తుంటే, కేవలం మూడు గంటల విద్యుత్ సరిపోతుందని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనడం రైతన్నలపై ఆయనకున్న మమకారం అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక ఆలోచన విధానాలకు నిదర్శనంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలున్నాయని, తెలంగాణ రైతాంగం, ప్రజలు తీవ్రంగా దీన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, కల్వచర్ల క్రిష్ణవేణి, జనగామ కవిత సరోజిని, నాయకులు నారాయణదాసు మారుతి, జెవి రాజు, జావిద్ పాషా, దీటి బాలరాజు, కలువల సంజీవ్, పిల్లి రమేష్, అచ్చ వేణు, సమ్మారావు తదితరులున్నారు.

## కెమిస్ట్ పరీక్షలో మొదటి ర్యాంక్ సాధించిన చెల్పూరి సతీష్‌కు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో జరిగిన జూనియర్ కెమిస్ట్ పరీక్షల్లో ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో పని చేస్తున్న ఫారెస్ట్ అసిస్టెంట్ చెల్పూరి సతీష్ మొదటి ర్యాంక్ సాధించడం పట్ల అభినందిస్తూ టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ సతీష్ విద్యార్థి దశ నుంచి తెలంగాణ ఉద్యమంలో రామగుండం విద్యార్థి విభాగం ప్రెసిడెంట్‌గా క్రియాశీలకంగా పని చేస్తూ.. గతంలో సింగరేణిలో 3200 మంది ఉద్యోగుల కోసం పెండింగ్‌లో ఉన్న క్రమంలో ఆ సమస్యకు నాయకత్వం వహించచి శ్రీనాథ్, సతీష్ క్రియాశీలకంగా పని చేయడం ద్వారా వన్‌టైం సెటిల్మెంట్ ఉద్యోగాలు సాధించారని గుర్తు చేశారు. తద్వారా ఉద్యోగం చేరిన సతీష్ అంచెలంచెలుగా ఎదుగుతూ ఉద్యోగం చేస్తూ, ఖాళీ సమయాల్లో తన చదువును కొనసాగిస్తూ, చదువుకు తగ్గట్లు 2022లో జూనియర్ ఫారెస్ట్ అసిస్టెంట్‌గా, ఇప్పుడు జూనియర్ కెమిస్ట్‌గా మొదటి ర్యాంక్ సాధించడం ఇంకా ఆనందంగా ఉందని అన్నారు. ఇదే స్ఫూర్తితో సింగరేణిలో యువత అంతా వివిధ అర్హతలు ఉన్న వారు వారి అర్హతలకు తగ్గట్టుగా ఖాళీ సమయాల్లో చదువుతూ ప్రమోషన్లు పొందాలని, తద్వారా కంపెనీలో ఉన్నత స్థానంలో ఉండాలని వారు కోరారు.



కార్యక్రమంలో నూనె కొమురయ్య, గంట వెంకట రమణా రెడ్డి, వడ్డెపల్లి శంకర్, నాగిలి సాంబయ్య, సంపత్ రెడ్డి, శ్రీకాంత్ రావు, జనగామ శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్, గంగుల సతీష్, ప్రవీణ్, చందు తదితరులున్నారు.

## రక్షణతోపాటు ఆరోగ్య భద్రతను కూడా బాధ్యతగా తీసుకోవాలి

**- కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.గురవయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రక్షణతోపాటు ఆరోగ్య భద్రతను కూడా బాధ్యతగా తీసుకోవాలని, విధులు నిర్వర్తించేటప్పుడు రక్షణ ఎంత అవసరమో.. తమ తమ ఆరోగ్యంపై శ్రద్ధ అంతే అవసరమని కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.గురవయ్య అన్నారు. నా భద్రత నా బాధ్యత, నా భద్రతే కుటుంబ భద్రత అనే అంశంపై మంగళవారం ఓసిపి 1 ప్రాజెక్ట్ వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేట్ సేఫ్టీ జిఎం కె.గురవయ్య, ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్‌రావు, రామగుండం ఏరియా సేఫ్టీ జిఎం ఎస్.సాంబయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ భద్రతను బాధ్యతగా భావించినప్పుడే మన కంపెనీలో యాక్సిడెంట్లను నివారించి, ప్రమాదరహిత సింగరేణిగా మార్చవచ్చని తెలిపారు. సింగరేణి సంస్థలో పని చేయడం మన అదృష్టంగా భావించాలని, రాష్ట్రంలో ఏ కంపెనీలో లేని సదుపాయాలు మన కంపెనీ అందిస్తుందని, మనకు మన కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఉద్యోగులు మంచి ధృక్పథంతో రక్షణపై, ఆరోగ్యంపై దృష్టి సారించాలని, అప్పుడే ప్రమాదరహిత సింగరేణిని, జీరో హార్మ్‌ను



సాధించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాక్రిష్ణ, ఏరియా రక్షణాధికారి సిహెచ్.వెంకట రమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, గని మేనేజర్ ఉదయ్ హరిజన్, టిబిజికెఎస్ బ్రాంచ్ సెక్రటరీ జక్కుల దామోదర్, ఫిట్ కార్యదర్శి వేగోలపు మల్లయ్యతోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులున్నారు.

## అమలుకు నోచుకోని వాగ్దానాలతో ప్రభుత్వం మభ్య పెడుతుంది

**- బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి**

పాలకుర్తి, ప్రభాతవార్త.

కెసిఆర్ ప్రభుత్వం అమలుకు నోచుకోని వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తోందని బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజనర్సు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. మంగళవారం బసంతనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజనర్సు మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం అమలుకు నోచుకోని వాగ్దానాలతో ప్రజలను మభ్య పెడుతూ పబ్బం గడుపుకుంటుందని ఆరోపించారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కెసిఆర్ అమలు నోచుకోని వాగ్దానాలను మొదలు పెట్టాడని, అవే హామీలను ఇప్పటి వరకు కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. దళితులకు మూడుఎకరాలని, డబుల్ బెడ్ రూంలని, రైతులకు రుణ మాఫీ అని, ఉచిత ఎరువులు అందజేస్తానని ప్రగల్భాలు పలికిన కెసిఆర్ చేస్తుంది శూన్యమని అన్నారు. తాజాగా బిసి బంధు పేరుతో కూడా కేవలం కొన్ని కులాలకు మాత్రమే మేలు జరిగే విధంగా పథకాన్ని ప్రవేశ పెట్టి చేతులు దులుపుకుంటున్నారని రాజనర్సు దుయ్యబట్టారు. పాలకుర్తి మండలానికి సంబంధించి ప్రభుత్వ కార్యాలయాలకు పక్కాభవనాలు లేవని, ఆయన అన్నారు. రేపు, మాపు అంటూ చెప్పుకు వచ్చిన ఎయిర్‌పోర్టు హామీ కూడా అక్కడే మిగిలిపోయిందని అన్నారు. మండలంలో జూనియర్ కళాశాల లేని కారణంగా సుమారు 10వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు, అటు గోదావరిఖని, ఇటు పెద్దపల్లికి వెళ్లి నానా విధాలుగా కష్టపడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కెసిఆర ఎన్నికలు సమీపిస్తున్న ఈ




తరుణంలో ప్రజలకు మేలు జరిగే విధంగా సాధ్యతరమైన హామీలను ఇస్తే బాగుంటుందని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బిఎస్‌పి నాయకులు రామగుండం నియోజక వర్గ కార్యదర్శి మారెపల్లి రవి కుమార్, పాలకుర్తి మండల అధ్యక్షులు సలిగంటి శ్యాం, నాయకులు చిలుక శ్రీనివాస్, కార్మిక విభాగం కార్పొరేషన్ అధ్యక్షులు సరికొండ సది తదితరులున్నారు.




## పదవీ విరమణ పొందిన విశ్రాంత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

పదవీ విరమణ విశ్రాంత కార్మికుల అపరిష్కృతమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి డైరెక్టర్ పాకు బిఎంఎస్ అనుబంధ సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బూర్ల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి మండా రమాకాంత్ మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. విశ్రాంత కార్మికులు నెల నెల దీర్ఘకాలికమైన జబ్బులకు సంబంధించిన మందులు తీసుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి రావడానికి అనేక అవస్థలు పడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారని, సింగరేణి కాలరీస్ లిస్ట్‌లో ఉన్న కేంద్రాలలో మెడిసిన్‌ను సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం కార్డు ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు ఆసుపత్రులకు ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, తద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి డైరెక్టర్ పా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## జిఎం పర్సనల్ వీడియో కాన్ఫరెన్స్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పర్సనల్ విభాగం అధికారులతో జిఎం పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య, కార్పొరేట్ అధికారులు ఆయనతోపాటు ఉన్నారు. ముందుగా కార్పొరేట్, అన్ని ఏరియాల పర్సనల్ విభాగాలపు అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌సిడబ్ల్యూఎ 11 అమలు, కోర్టు కేసులు, క్రమశిక్షణా చర్యలు, దేశీయ విచారణల స్థితి, గైర్హాజరు కౌన్సెలింగ్ వివరాలు, నెలవారీ నివేదికలు, క్యాడర్ పథకాలు, పదోన్నతులు, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ, 01.09.2023 నాటికి పదోన్నతులు, ఇతర సంబంధిత సమస్యలపై, తదితర విషయాలపై చర్చించారు. ఏరియాలోని సమస్యలను తెలుసోకి తగు విధమైన పరిష్కార మార్గాలు తెలిపారు. సింగరణి ఆర్జీ 2 డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఏరియాలోని సమస్యలను తెలిపారు. ఈ సమావేశంలో ఆర్జీ 2 నుంచి పర్సనల్ మేనేజర్ ఎస్.అనిల్ కుమార్, డివై పిఎంలు వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారులు మండల శ్రీనివాస్, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.

## అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



జిల్లాలోని గోదావరి అర్బన్ బ్యాంక్ మండలంలోని వేంనూర్ శాఖ మంగళవారం పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా కుక్కలగుడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. అర్హులకు బహుమతులు అందజేశారు. వృద్ధులకు పాలు, బ్రెడ్లు, ఇతర పండ్లు పంపిణీ చేశారు. బ్యాంక్ ఆవరణతోపాటు పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కొమ్ము రమేష్, గర్వందుల తిరుపతి, కొట్టె జయ, ఆడేపు శంకర్, చిలగాని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రగతి హై స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**రామడుగు ప్రభాతవార్త:**
ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గోపాల్‌రావుపేట గ్రామంలో శ్రీ ప్రగతి హైస్కూల్‌విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి బ హుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాజీ జోన్ చైర్మెన్ కర్ర శ్యాసుందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ జనాబాలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నదని, రాబోయే రోజుల్లో అధిక జనాబా పెరగడం మూలంగా ఆహార వస్తువుల కొరత ఏర్పడుతుందని, అన్నారు. జనాబా నియంత్రణ కోసం కుటుంబ నియంత్రణ ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పోరేటర్ ఆనంద్, లయన్స్ క్లబ్ అద్యక్షులు కర్ర ప్రభాకర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ అట్ల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి రాంపల్లి శ్రీనివాస్, పిజడ్‌సిలు కర్ర శ్యాంసుందర్ రెడ్డి, కొడిమ్యాల వెంకటరమణ, హై స్కూల్ హెచ్‌ఎం వెంకట నారాయణ, స్కూల్ డైరెక్టర్ మునిందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**రామడుగు ప్రభాతవార్త:**



తెలంగాణలో రైతులకు 3 గంటలు కరెంట్ ఇస్తే చాలు ముఖ్యమంత్రి కెసిఆర్ అనవసరంగా 24 గంటల ఉచిత కరెంట్ వివిధ సంక్షేమ పథకాల పేరుతో ఉచితాలు ఇవ్వొద్దని అమెరికా పర్యటనలో టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులను అవమానించి, మాట్లాడడం పట్ల మంగళవారం బిఆర్‌ఎస్ పార్టీ మండలశాఖపరిధిలోని వేదిర గ్రామంలో పిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం ఉచితంగా కరెంటు ఇస్తున్నారని ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షులు శనిగరపు అనిల్, ఉపసర్పంచ్ ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్ల జగన్‌మోహన్ రెడ్డి, పురుమాని శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్, కొడిమ్యాల రాజేశం, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు శనిగరపుఅర్జున్, వార్డు సభ్యులు కొడముంజ లేక రాజు, శనిగారపు భూమయ్య, బుల్లి రమేష్, సీనియర్ నాయకులు లంక మల్లేశం, యూత్ మండల అద్యక్షులు ఆరెపల్లి ప్రశాంత్, నాయకులు కంకణాల లక్ష్మిపతి, బీరెల్లి అనిల్ రావు, అన్నపూర్ణ లక్ష్మిరెడ్డి, ఇప్పారపు శ్రీనివాస్, తుమ్మనపల్లి రమేష్, తుమ్మనపల్లి ప్రభాకర్, కుమ్మరి రమేష్, పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు

**రామడుగు ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కారుపాకలపల్లి వికలాంగుడు సామంతుల కొమురయ్యను గొంతు నులిమి హత్య చేసిన నిందితుడు నీలం ఐలయ్యను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చొప్పదండి సిఐ రవీందర్, ఎస్సై కె అంజయ్య ఇరువురు కలిసిమాట్లాడుతూ నీలం ఐలయ్య గ్రామంలో ఆరునెలల క్రితం ఎకరంన్నర భూమి కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో పెద్దమనిషిగా వ్యవహరించిన మృతుడు సామంతుల కొమురయ్య డబ్బులు కట్టాలని ఒత్తిడి చేయడం మూలంగా కక్షా పెంచుకున్నాడని తెలిపారు. దీంతో ఎలాగైనా కొమురయ్యను హతమారిస్తే డబ్బులు కట్టే అవసరం ఉండదని బావించి హత్య చేశాడని తమ విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు. నిందితుడు ఐలయ్య పై హత్యనేరంకింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ కార్మిక శాఖ జిల్లా అధ్యక్షుడిగా బొల్లి శేఖర్

### -నియామకపత్రం అందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



కాంగ్రెస్‌పార్టీలో గత కొన్నేళ్లుగా జగిత్యాల పట్టణానికి చెందిన బొల్లి శేఖర్ కార్మిక నాయకుడిగా నిర్వహిస్తున్న సేవలను గుర్తించి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కార్మిక విభాగం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా నియమించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం బొల్లి శేఖర్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నియామకపత్రం అందజేసి,శాలువాతో సన్మానించారు.అసంఘటిత రంగం కార్మికులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మికులకు పథకాలు అందించడంతోపాటు వారిని చైతన్య పర్చాలని జీవన్‌రెడ్డి సూచించారు.అన్ని రంగాల్లో కార్మికులను ఏకతాటిపైకి తీసుకువచ్చి,రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించాలని బొల్లి శేఖర్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన బొల్లి శేఖర్ మాట్లాడుతూ నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో పాటు అన్ని విభాగాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్సీ వెంట పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,కాంగ్రెస్ నాయకులు షకీల్‌ఖాన్, మక్బూల్,సురేష్,దివాకర్,మున్నా,గిరిధర్,శివకృష్ణ,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## రైతుభీమా పథకానికి ఈనెల 18 లోపు ధరఖాస్తు చేసుకోవాలి

**ధర్మపురి,ప్రభాతవార్త :**
ఇప్పటి వరకు రైతుభీమాకు ధరఖాస్తు చేసుకోని వారు,కొత్తగా పాస్‌బుక్ పొందిన వారు రైతుభీమాకు ధరఖాస్తు చేసుకోవాలని ధర్మపురి క్లస్టర్ ఏఈవో నవ్య మంగళవారం తెలిపారు.రైతుభీమాకు అర్హులైన వారు ఈనెల 18 లోపు ధరఖాస్తు చేసుకోవాలని 18-59 మధ్య వయసున్న రైతులు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు.ధరఖాస్తు ఫారంతో పాటు పట్టాపాసు పుస్తకం,ధరఖాస్తు దారుల ఆధార్‌కార్డు,నామిని ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను క్లస్టర్ పరిధిలోగల ఏఈవోలకు లేదా వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయాలని ఆమె సూచించారు.ఇంతకుముంద ధరఖాస్తు చేసుకున్న వారు ప్రస్తుతం నామినీని మార్చుకోవాలనుకుంటే మళ్లీ నూతనంగా ధరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## బంజారాల సీత్లా ఉత్సవాలలో డిసీసీ అధ్యక్షులు

**పెగడపల్లి - ప్రభాతవార్త :**
మండలంలోని ఏడూమోటలపల్లి తండాలో జరిగిన సీత్లా భవాని ఉత్సవాలలో జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. డిసీసీ అధ్యక్షలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బంజారాలను ప్రత్యేక సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, సింగల్‌విండో డైరెక్టర్ తోట మల్లేశం, నాయకులు హరిలాల్ నాయక్, బాలు నాయక్, రెడ్డి నాయక్ తదితరులు ఉన్నారు.

# చొప్పదండి వార్త

## ఘనంగా ఎంపి బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం సందర్భంగా ప్రభుత్వ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో స్థానిక ఎంపిటిసి, బిజేపి కార్యకర్తల ఆద్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్కులను పంపిణి చేశారు. ఎంపిటిసి బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి ఉన్నత స్థాయికి వెళ్లిన నాయకుడని పేర్కొన్నారు. నోట్ బుక్కుల పంపిణి కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, బూత్ అద్యక్షులు విలాసాగర్, అంజయ్య, కొలపూరి కార్తీక్, వార్డు సభ్యులు బద్దెనపల్లి రాజేందర్, కోట శ్రీనివాస్, కంకణాల సంతోష్‌కుమార్, దొంత వెంకటయ్య, అమనగంటి తిరుపతి, రామడుగు శేఖర్, చిలుక ప్రశాంత్, గజ్జల సాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అద్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**గంగాధర ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో రరైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి ప్రకటన చేశాడంటూ గంగాధర మండలం మధురనగర్ ఎక్స్ రోడ్ వద్ద మండల బిఆర్‌ఎస్ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర ఐటి శాఖమంత్రి కెటిఆర్ చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పిలుపు మేరకు దిష్టిబొమ్మ దహనం చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణలో రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు

**రామడుగు ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కారుపాకలపల్లి వికలాంగుడు సామంతుల కొమురయ్యను గొంతు నులిమి హత్య చేసిన నిందితుడు నీలం ఐలయ్యను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చొప్పదండి సిఐ రవీందర్, ఎస్సై కె అంజయ్య ఇరువురు కలిసిమాట్లాడుతూ నీలం ఐలయ్య గ్రామంలో ఆరునెలల క్రితం ఎకరంన్నర భూమి కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో పెద్దమనిషిగా వ్యవహరించిన మృతుడు సామంతుల కొమురయ్య డబ్బులు కట్టాలని ఒత్తిడి చేయడం మూలంగా కక్షా పెంచుకున్నాడని తెలిపారు. దీంతో ఎలాగైనా కొమురయ్యను హతమారిస్తే డబ్బులు కట్టే అవసరం ఉండదని బావించి హత్య చేశాడని తమ విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు. నిందితుడు ఐలయ్య పై హత్యనేరంకింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

# డి అక్టివేట్ చేయని సిమ్‌కార్డుతో డబ్బుల స్వాహా

-ఖాతాకు లింకైనా సిమ్‌తో లక్షలు కాజేసిన నేరస్తుడు

-సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

-సైబర్ నేరగాని అరెస్ట్ -రూ.2.47 లక్షల నగదు,సెల్‌ఫోన్ స్వాధీనం

-కటకటాల వెనక్కి నెట్టిన పోలీసులు -చందుర్తి సీఐ కిరణ్‌కుమార్

కోనరావుపేట,ప్రభాతవార్త




మూడు నెలలుగా బ్యాంక్ ఖాతాకు లింకైనా సిమ్‌కార్డును డియాక్టివ్ చేయకపోవడంతో లక్షలు కాజేసిన సైబర్ నేరగాన్ని అరెస్ట్ చేసినట్లు చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళ జువారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో సైబర్ నేరగాన్ని ప్రవేశపెట్టి, వివరాలను వెల్లడించారు. మండల పరిధిలోని శివంగాళపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ప్రశాంత్ బ్యాంకు ఖాతా నుంచి రూ.2 లక్షల 47 వేల 973లు ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా పూర్తిగా సైబర్ నేరగాడు కాజేసినట్లు తెలిపారు. ప్రశాంత్ బతుకు దెరువు కోసం మస్కట్‌కు వలస వెళ్లాడు. ఇంటి దగ్గర ప్రహారీ గోడ నిర్మాణం కోసం తన ఖాతా నెంబర్ 064710100132494లో డబ్బులు జమా చేసుకున్నాడు. ఆ డబ్బులతో గోడను నిర్మించాలని తన తండ్రికి పోచయ్యకు సూచించి నట్లు తెలిపారు. దీంతో ప్రశాంత్‌కు చెందిన ఏటీఎం కార్డు తీసుకోని పోయి డబ్బులు డ్రా చేసేందుకు ప్రయత్నించగా ఖాతాల్లో డబ్బులు లేవని తేలిందన్నారు.. దగ్గరల్లో ఉన్న బ్యాంక్‌లో పోచయ్య విచారణ చేపట్టగా, ఏప్రిల్ 10 నుంచి 13 వరకు ఖాతాల్లో ఉన్న డబ్బులన్నీ ఆన్‌లైన్‌లో మొత్తం డబ్బులు పేముంట్ అయి నట్లు బ్యాంకు అధికారుల చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న ఎస్సై రమాకాంత్ దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్ పార్వతీపురం జిల్లా ఉద్దవోలు గ్రామానికి చెందిన కర్రి నవీన్‌కుమార్ అనే వ్యక్తి సైబర్ నేరగానికి పాల్పడినట్లు తేలిందన్నారు. నవీన్‌కుమార్ బెంగుళూరులోని హెచ్‌బీసీలో సాఫ్ట్ వేర్‌గా పని చేస్తున్నాడు. ఫిబ్రవరి మాసంలో తన ఇంటి వద్ద జియో ఫైబర్ నెట్ పెట్టించుకునే సమంలో ప్రశాంత్‌కు చెందిన 9346191678ని నెంబరును నవీన్‌కుమార్ తీసుకున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 3న రూ.లక్ష ఖాతాలో జమా అయినట్లు మేజేస్ వచ్చిందనీ, కానీ నవీన్ ఖాతాల్లో డబ్బులు కనిపించడం లేదన్నారు. తిరిగి 7న ఇంట్రెస్ట్ రూ.వెయ్యిలు క్రెడిట్ అయినట్లు మెసేజ్ రావడంతో అనుమానం వచ్చిన నవీన్ తన బ్యాంక్ ఖాతాను చూసేసరికి జమా కాలేదన్నారు. జియో నెంబర్‌తో పేటిఎంను నుంచి పలు దఫాలుగా రూ.2 లక్షల47 వేలు 973లు విత్ డ్రా చేసుకున్నాడని తెలిపారు. కాగా ప్రశాంత్ మస్కట్ వెళ్లిన సమయంలో బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన సిమ్ డియాక్టివ్ చేయించలేదని అన్నారు.కొంతకాలం తర్వాత నవీన్‌కుమార్ అదే నెంబర్ ఇవ్వడంతో సాంకేతికతను అంది పుచ్చుకోని డబ్బులు కాజేశాడని పేర్కొన్నారు. ఆ డబ్బులతో స్నేహితులతో కలిసి నవీన్‌కుమార్ జల్సాల కోసం హైదరాబాద్ వెళ్లుతుండగా వరంగల్‌లో మంగళవారం అతని అదుపులోకి తీసుకోని, తన వద్ద ఉన్న మొత్తం డబ్బులను స్వాధీనం చేసుకున్నామన్నారు.స్వాధీనం చేసు కున్న డబ్బులను కోర్టు ద్వారా బాధితునికు అందజేస్తామని సీఐ కిరణ్‌కుమార్ వివరించారు. కేసును చేధించి, నిందితుని పట్టుకోని పూర్తి స్థాయిలో పూర్తిగా డబ్బులను రికవరీ చేసిన చందుర్తి సీఐ కిరణ్‌కుమార్,ఎస్సై రమాకాంత్, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, కానిస్టేబుల్ దండి నరేష్‌లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

## ఘనంగా కొండూరి జన్మదిన వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షులు కొండూరు రవీందర్‌రావ్ జన్మదిన వేడుకలను లగిశెటిట శ్రీనివాస్ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవీంద్‌రావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాం క్షించారు. భవిష్యత్తులో ఇంకా రాజకీయంగా ఉన్నత పదవులు అధి రోహించాలని సంతోషిమాత ఆలయంలో పూజలు నిర్వహించి వృద్దా శ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, సిరిసిల్ల ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, సర్పంచులు అంకారపు అనిత రవీందర్, ముడారి పోచయ్య, ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, వార్డు సభ్యులు క్యారం జగత్ కుమార్, రెడ్డి పర్శరాములు, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మోర నిర్మల, ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు కోడం సంధ్యారాణి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ హమీద్, మాజీ మండల యూత్ అధ్యక్షులు నక్క ప్రేమ్, కొక్కిరాల ఆగంరావు, రంగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ
# ఆత్మీయ సమ్మేళనం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆత్మీమ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి తెలిపారు. మండగల మహా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం అనంతరం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, రాజన్న సిరిసిల్ల జిల్ల డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ హాజరవుతారన్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి కార య్రక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.


## రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌కు
## డివైఎఫ్ఐ సంపూర్ణ మద్ధతు

గోదావరిఖని, ప్రభాతవార్త ..

నేడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌కు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ తరుపున అధ్యక్షులు కొంటు సాగర్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌళిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్, ఎంఈవో పోస్టులు భర్తీ చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు అరికట్టాలని, వామపక్షాలు ఇచ్చిన బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## జులై 31 వరకు ఐటిఐ రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తు గడువు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఐటిఐలో రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు జులై 31 వరకు గడువు ఉందని ఐటిఐ ప్రిన్సిపాల్ ఎ.నర్సింహ చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో 2023-24 విద్యా సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లలో రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తు గడువు జులై 31 వరకు ఉందని, అభ్యర్థులు ఆన్‌లైన్‌లో వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు వీలయినన్ని ఎక్కువ ఐటిఐలలో ఎక్కువ ట్రేడ్‌లలో ఆప్షన్ ఇచ్చుకోవాలని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని నర్సింహచారి పేర్కొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఏనుగు మనోహర్‌రెడ్డి

**వేములవాడ, ప్రభాతవార్త :**



మంత్రి కేటిఆర్‌ను వేములవాడ బిఆర్ఎసక్ష సీనియర్ నాయకులు ఏనుగు మనోహం రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంత్రి కేటిఆర్‌ను కలిసి కంచాలనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్‌తో కాసేపు చర్చించారు.

# వేములవాడ వార్త

## ఆర్య క్షత్రియ సంఘంలో బోరు మోటారు ఏర్పాటు



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం క్లింపేట గ్రామంలో ఆర్య క్షత్రియ సంఘం ఆవరణలో మండల పరిషత్ నిధులు 1,50,000తో బోరు మోటారుకు స్థానిక సర్పంచి అంబిరీ కల్పన నరేష్ మంగళవారం భూమిపూజ చేశారు. మండల పరిషత్ నిధులతో బోరు వేసినట్లు సర్పంచ్ తెలిపారు. వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో బోరు మోటారు మంజూరైనట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అధ్యక్షులు పకెడే గోపాల్, ఉపాధ్యక్షులు ఓగేలే తిరుపతి, నాయకులు అంబిరి గోపాల్, శ్రీనివాస్, సాగర్, తిరుపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో గ్రామపంచాయతీ కార్మికుల నిరసన ర్యాలీ




**చందుర్తి, ప్రభాతవార్త :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దిడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అంద జేశారు. కార్మికులు పోతు రాజేశం, మామిడి నరేష్, వాసం కిరణ్ కుమార్, గంగాజల, చరణ్, లక్కే బాబు, రాజేశం, పోషవ్వ, వజ్రవ్వ తదితరులు పాల్గొన్నారు.

## మిగిలిపోయిన ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలి



**చందుర్తి, ప్రభాతవార్త :** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్యాకేజీలో భాగంగా వేములవాడ నియోజకవర్గంలో అసంపూర్తిగా మిగిలిపోయిన కలికోట సూరమ్మ చెరువు, కాలువ నిర్మాణం బావుసాయిపేటకు వచ్చే కాలువ నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు, నీటిపారుదల శాఖ విశ్రాంత ఏస్ఈ, నీటి పారుదల నిపుణులు ఉప్పుగంటి గోవిందరావు తదితరులు రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఏళ్ల తరబడిగా చెరువు, కాలువ నిర్మాణ పనులు నిలిచిపోవడంతో నిధులు మంజూరు చేసే పనులు ప్రారంభం అయ్యే విధంగా కృషిచేయాలని రజత్ కుమార్‌కు విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించినట్లు నీటిపారుదల శాఖ విశ్రాంత ఎస్ఈ గోవిందరావు తెలిపారు.

## తహసీల్దార్ ఎదుట ఇసుక స్మగ్లర్ బైండోవర్..

-రూ.లక్ష జరిమాన కట్టాలని తహసీల్దార్ నోటీసు జారీ



**కోనరావుపేట,ప్రభాతవార్త ..** ఇసుక స్మగ్లింగ్ చేస్తున్న శోభన్‌కుమార్‌ను అనే వ్యక్తి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రమాకాంత్ పేర్కొన్నారు. మంగళవారం కోనరావుపేట తహసీల్దార్ రవికాంత్ ఎదుట నిజామాబాద్ గ్రామానికి చెందిన శోభన్‌కుమార్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కాగా పలుమార్లు ఇసుకను ట్రాక్టర్ల సహాయంతో రవాణా చేస్తున్న వ్యక్తిని తహసీల్దార్ ఎదుట సత్ప్రవర్తన నిమిత్తం ప్రవేశం పెట్టడం జరిగిందన్నారు. కానీ గత నెల 9న రెండు ట్రాక్టర్లలో మూలవాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా పట్టుకోని, పోలీస్‌స్టేషన్‌కు ట్రాక్టర్లను తరలించడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను రవాణా చేస్తున్న వ్యక్తిని తహసీల్దార్ ఎదుట ప్రవేశపెట్టగా, బైండోవర్ చేసిన తనలో మార్పు రాకపోవడంతో శోభన్‌కుమార్ రూ.లక్ష జరిమాన చెల్లించాలని తహసీల్దార్ రవికాంత్ నోటీస్‌లు జారీ చేసినట్లు ఎస్సై రమాకాంత్ పేర్కొన్నారు.

# అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించిన పంచాయతీ కార్మికులు

మల్యాల, ప్రభాత వార్త:
తమ సమస్యల పరిష్కారానికి చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంకు పంచాయతీ కార్మికులు వినతి పత్రం సమర్పించారు. గ్రామపంచాయతీలలో కార్మికులుగా పనిచేస్తున్న తమకు న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో భాగంగా మల్యాలలో నిరసనలో పాల్గొన్న కార్మికులు అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి కార్మికుల రెగ్యులర్, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని జీవో నెంబర్ 51 సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ నాయకులు కోరెపు మల్లేశం, ధర్మయ్య, శీను, రాజు, రవి, లక్ష్మణ్ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.... ప్రతి ఏటా జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారని ఇది ప్రపంచ జనాభాలో పెరుగుతున్న సవాళ్ళు, ప్రభావాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించిన ప్రపంచ కార్యక్రమం అని అన్నారు. పెరుగుతున్న జనాభా చాలా ఆందోళన కలిగించే విషయంగా అందుకే ప్రపంచ జనాభాకు సంబంధించిన సామాజిక, ఆర్థిక పర్యావరణ సమస్యలను విశ్లేషించడానికి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. అధిక జనాభాతో పలు సమస్యలు వస్తున్నాయని ఒక దేశ ప్రగతి అభ్యున్నతి ఆ దేశ జనాభా పై ఆధారపడి ఉంటుందని కుటుంబ నియంత్రణ, మహిళా సాధికారత అందించడం జనాభా పెరుగుదలను నియంత్రించడానికి ముఖ్యమైనవని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ పబ్బు రవీందర్, సూపర్వైజర్లు రత్నకుమారి, అరుణ, అనిల్ కుమార్, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో బిజెపి ఆధ్వర్యంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:
బిజెపి మాజీ చీఫ్, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలను మంగళవారం మల్యాల మండల బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ స్వామివారి సమక్షంలో బండి సంజయ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నేరేళ్ళ శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, బిజెవైఎం మండల అధ్యక్షులు పిల్లి రాజశేఖర్, కిసాన్‌మోర్చా అధ్యక్షులు కాంద్ల శ్రీనివాస్, నాయకులు మౌనిక, చక్రం గౌడ్, సందీప్, నమస్కార్



వినోద్, సోన్నాకుల శ్రీనివాస్, బండారి రాజు, సంకుర్తి వేణు, కోలరాజు తదితరులు పాల్గొన్నారు.

## హిందీ ఉపాధ్యాయురాలు అనంత లక్ష్మికి నంది పురస్కారం

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలం రామన్నపేట జెడ్‌పి హైస్కూల్ లో హిందీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న అనంతుల సదాలక్ష్మి సామాజిక సేవలతో పాటు విద్యాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నందున నంది పురస్కారం వరించింది. హైదరాబాద్ తెలంగాణ సరస్వతి పరిషత్ ఆధ్వర్యంలో మనం ఫౌండేషన్ ఆరో వార్షికోత్సవం సందర్భంగా సినీ రంగ ప్రముఖుల చేతుల మీదుగా అనంతుల సదాలక్ష్మికి శాలువా కప్పి నంది పురస్కారంతో సత్కరించారు. ప్రముఖ సినీ నటులు రాజేంద్ర కుమార్, దుర్గ ఎల్లమ్మ ఉపాసకురాలు ఆకుల జయశ్రీ, అదిరే అభి, సంపత్ రెడ్డి, ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్ ఆర్‌సి ఎం. రాజు, మా అసోసియేషన్ ఈసి మెంబర్ ఎంఆర్ చౌదరి, వడ్లపట్ల రాజేంద్ర రాజు, కాంచనపల్లి, శ్రీలక్ష్మి, సురేఖ, తదితర ప్రముఖుల చేతుల మీదుగా అవార్డును సదాలక్ష్మికి ప్రదానం చేశారు. తన సొంత ఖర్చులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంతో పాటుపాఠశాల విద్యార్థులతో ప్రత్యేక షార్ట్ ఫిలిం రూపొందించి విద్య ప్రగతికి బాటలు వేస్తున్న సదాలక్ష్మి మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన మనం ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ చక్రవర్తి, జనరల్ సెక్రటరీ రచయిత అభిరామ్ లకు సదాలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు

## బండి సంజయ్ జన్మదినం సందర్భంగా అన్నదానం

జమ్మికుంట, ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హిందూ టైగర్, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో మంగళవారం బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో కలకాలం సంతోషంగా ఉండాలని పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కైలాసకోటి గణేష్, ఎగ్గనిచందు, పత్తి జనార్ధన్ రెడ్డి, దేవులపల్లి నవీన్, జోలాపురం శ్రావణి, అన్నపూర్ణ సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అద్దె ప్రాతిపదికన డ్రం సీడర్ల అందుబాటు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రైతులకు ఈ వానకాలం సీజన్‌లో అద్దె ప్రాతిపదికన డ్రం సీడర్లను అందుబాటులోకి తీసుకువచ్చామని మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు. తక్కువ బరువు కలిగిన ఈ డ్రం సీడర్లతో వడ్లు విత్తే మడిని సమాంతరంగా తయారు చేసి బాగా దమ్ము చేసి 24 గంటలు నానబెట్టి మండే కట్టి కొద్దిగా ముక్కు పగిలిన వరి విత్తనాలను ఈ డ్రమ్ము సీడర్ తో నింపాల్సి ఉంటుందని, డ్రం సీడర్ వినియోగం వల్ల కూలీల ఖర్చుతో పాటు సమస్య తొలగిపోతుందని వివరించారు. మండలంలో డ్రమ్ సీడర్లు 4 అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల రైతులు ఆయా గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి వాటిని అద్దె రూపంలో వినియోగించుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్ర పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రైతులకు ఉచిత కరెంటు అవసరం లేదంటూ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచన విధానాన్ని నిరసిస్తూ మంత్రి కేటిఆర్ పిలుపుమేరకు చొప్పదండి ఎమ్మెల్యే ఆదేశాలతో మంగళవారం మల్యాల మండలం భారత రాష్ట్ర సమితి నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల జడ్‌పిటిసి రామ్‌మోహన్ రావు, సర్పంచుల ఫోరంఅధ్యక్షులు సుదర్శన్, భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు అజారుద్దీన్ తో పాటు పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 16 నుండి మళ్ళీ దక్షిణ ఎక్స్‌ప్రెస్ జమ్మికుంట లో హాల్టింగ్ పునరుద్ధరణ

జమ్మికుంట, ప్రభాత వార్త:




ఈనెల 16 నుండి దక్షిణ ఎక్స్‌ప్రెస్ రైలు మళ్ళీ జమ్మికుంటలో హాల్టింగ్ పునరుద్ధరణ అవుతుందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఎక్స్‌ప్రెస్ రైళ్ళు రెండు వైపులా జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో ఆగుచున్నమని తెలిపారు. జమ్మికుంట తమకు వ్యాపార కేంద్రం ఇక్కడి నుండి ప్రతి రోజు వ్యాపారులు వివిధప్రాంతాలకు వ్యాపార నిమిత్తం వెళ్తూ వస్తూ ఉంటారని తెలిపారు. దక్షిణ ఎక్స్‌ప్రెస్ రైలు పునరుద్ధరణ వల్ల ప్రతి ఒక్కరికి మేలు కలుగుతుందని అన్నారు. ఇది ప్రతిరోజు కొనసాగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ రైలు ప్రయాణాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని తెలిపారు. ఇది కండిషనల్ హాల్టింగ్ అని ఈ సౌకర్యం కొన్ని నెలలు చూసి తిరిగి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఆ రైలు యొక్క ఆదాయం బట్టి బాగున్నచో భవిష్యత్ లో కూడా కొనసాగిస్తారని లేనిచో మనం ఈ సౌకర్యాన్ని కోల్పోతామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని రైలు పునరుద్ధరణను కొనసాగించే విధంగా మనం అందరం కృషి చేయాలని కోరారు.

# ఓదెలలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన సిబ్బంది

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు సమ్మె బాట పట్టి నేటికి 6 రోజులు. ఓదెల మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ.... సమ్మె బాట పట్టి నేటికి 6వ రోజు గడుస్తున్న సిఎం కేసీఆర్ పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామపంచాయతీ సిబ్బంది విపరీతమైనటువంటి దుర్గంధ వాసనలో పనిచేస్తున్నారని వారికి శ్రమకు తగ్గట్టుగా కార్మికులకు చట్టపరమైన న్యాయపరమైన హక్కులు కల్పించాలని గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్సిలో నిర్ణయించినట్లు మినిమం బేసిక్ ప్రకారం 19వేల రూపాయలను వేతనం చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15600 పెంపు, ఆపరేట్లకు, ఎలక్ట్రిషన్లకు అలాగే డ్రైవర్లకు, కారోబార్, బిల్ కలెక్టర్లకు 19500 నిర్ణయించాలని, గ్రామపంచాయతీ కార్మికులు ప్రమాదం జరిగిన, మరణించిన కార్మికుని కుటుంబానికి 10లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని , ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జీవో నెంబర్ 51 ను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మద్దతు తెలిపిన కారంగుల శ్రీనివాస్, ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆరు రోజుల నుండి సమ్మె చేస్తున్న సిబ్బందిని శిబిరాన్ని సందర్శించి వారికి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిడుల రాజయ్య, కందుల శ్రీనివాస్, కొల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

# 2వ విడత గొర్రెల పంపిణీ ప్రారంభం

## - లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని భీమరపల్లి గ్రామంలో 2వ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో 29 మందికి గాను 12 మంది లబ్ధిదారులకు ఒకరికి 20 గొర్రెలు ఒకటి పొట్టేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ గొల్ల కురుమల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలో గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టారని ఓదెల మండలంలో 2వ విడత గొర్రెల పంపిణీలో 972 యూనిట్లకు గాను 15 కోట్ల రూపాయల గొర్రెలు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, ఏఎంసి వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, మండల పశు వైద్య అధికారి కుమారస్వామి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రాజిరెడ్డి, నాయకులు ఆకుల మహేందర్, అనుబంధ సంఘాల మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, సర్పంచ్ కల్లెపల్లి సరిత రవి, ఎంపిటిసి ఐరెడ్డి సరోజన కిషన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శనవేని మొండయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కోమలత శ్రీనివాస్, భాగ్యలక్ష్మి కొమురయ్య, వస్త్రం నాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు రాజయ్య, మధు, సదయ్య, నరసింహా రెడ్డి, కొమురయ్య, సతీష్, ఓదెలు, సమ్మయ్య, రాజయ్య, మోహన్, రాజిరెడ్డి, మండల అధికారులు, యాదవ సంఘం డైరెక్టర్లు, సభ్యులు, గ్రామస్థులు, ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత నోట్ పుస్తకాల పంపణి...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఉచిత నోట్‌పుస్తకాల పంపిణీ కార్యాక్రమంను మండలంలోని నుస్తులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయి సిహెచ్ లక్ష్మణ్‌రావు,సర్పంచ్ రావుల రమేష్ సంయుక్తంగా విద్యార్థులకు నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత విద్యతోపాటుగా రెండు జతలయూనిఫామ్స్ ,వారానికి మూడు కోడి గుడ్లతో పాటుగా రాగిజావా ప్రభుత్వం ఉచితంగా అందజేయడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు మాట్లాడుతూ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా గ్రామస్తులు పాఠశాల విద్యార్థులకు విరివిగా పుస్తకాలను అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి,ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రొడ్డ అంజలి,ఉపాధ్యాయులు ఉమారాణి,రాజ్య లక్ష్మీ,మధుసూదన్‌ పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

## -- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 4000

సైదాపూర్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 4000 పింఛన్ ఇస్తామని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. మంగళవారం సైదాపూర్ మండలం ఘణపూర్‌లో పల్లె పల్లెకు ప్రవీణ్ రెడ్డి..... గడప గడప కు కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. అధికారంలోకి రాగానే నెరవేర్చబోయే హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు, బీడి కార్మికులకు, కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు రూ. 4000 పింఛన్ ఇస్తామని అన్నారు. కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న తరహాలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల సాయం చేస్తామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, అన్ని పంటలకు గిట్టబాటు ధర కల్పిస్తామని, ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని, భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరానికి రూ. 15వేల సాయం, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ 12వేల సాయం అందిస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకోవాలని కోరారు.



# ఘనంగా ఎంపీ బండి సంజయ్ జన్మదిన వేడుకలు...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను మండల బీజేపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు నోట్ బుక్‌లు,పెన్నులు,పండ్లు పంపిణీ చేశారు.కార్యాక్రమంలో పాఠశాల కమిటీచైర్మన్ గొల్ల లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్,ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,గొట్టెముక్కల తిరుపతిరెడ్డి,బోనాల మోహన్,,గడ్డం అరుణ్ కుమార్,చిందతల సంపత్,వెలుగు మధు,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్ధతు తెలిపిన బల్మూరి

## -- కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటుంది

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు గత ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మంగళవారం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ మద్దతు తెలిపారు. వారి న్యాయమైన కోరికలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... శ్రమకు తగ్గట్టుగా కార్మికులకు చట్టపరమైన న్యాయపరమైన హక్కులు కల్పించాలని గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్సిలో నిర్ణయించినట్లు మినిమం బేసిక్ ప్రకారం 19వేల రూపాయలను వేతనం చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15600 పెంపు, ఆపరేట్లకు, ఎలక్ట్రిషన్లకు అలాగే డ్రైవర్లకు, కారోబార్, బిల్ కలెక్టర్లకు 19500 నిర్ణయించాలని, గ్రామపంచాయతీ కార్మికులు ప్రమాదం జరిగిన, మరణించిన కార్మికుని కుటుంబానికి 10లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని , ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జీవో నెంబర్ 51 ను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి సదయ్య, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఎర్ర సతీష్ రెడ్డి, రవి, సలీం, కసుబోజుల వెంకన్న, సలీం పాషా, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు, కార్మిక నాయకుడు రవీందర్, సుమారు 60 మంది కార్మికులు పాల్గొన్నారు.



# సీత్లా భవాని పండుగలో మంత్రి ఈశ్వర్



**పెగడపల్లి - ప్రభాతవార్త :** మండలంలోని రాజారాంపల్లి, ఏదూమోటలపల్లి, మద్దులపల్లి తండాలో జరిగిన సీత్లా భవాని ఉత్సవాలలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆమలు చేస్తుందన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. గిరిజనుల ఆరాధ్య ధైవం, వారి సంప్రాదయ ప్రకారం ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు వేసిన తర్వాత సీత్లా భవాని ఉత్సవాలు ఘనంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గిరిజనుల పంటలు పుష్కలంగా పండాలని, పశు సంపద పెరగాలని మొక్కులు చెల్లించారు. గిరిజన వేషధారణలతో మహిళలు పాటలు పాడుతూ, నృత్యములు చేసారు. పురుషులు డప్పు చప్పులు చేస్తూ గుడాలు నెత్తిన పెట్టుకొని బోనాలతో దేవతలకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, సింగల్‌విండో చైర్మన్లు వోరుగంటి రమణరావు, కర్ర భాస్కర్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రైతు బంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సాయిని మల్లమ్మ, ఇస్లావత్ రవి నాయక్, ఎంపిటిసీ సభ్యులు కొత్తపెల్లి రవి, మందపెల్లి అంజయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు ఇరుగురాల ఆనందం, తోట మోహన్ రెడ్డి, సాయిని రవి, మాదారపు కర్ణాకర్ రావు, రాజేశ్వర్ రావు, బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఉప్పులంచ లక్ష్మన్, సంజీవ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, సోల్లేటి సంతోష్, షేక్ షఖీల్, శేఖర్ నాయక్, భూమ నాయక్ పాల్గొన్నారు.

### మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన

# రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం మెడికల్ కళాశాలకు సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎస్ఐఎంఎస్)గా నామకరణం, సింగరేణి కార్మికుల పిల్లలకు వైద్య కళాశాలలో 5శాతం కోటాను కేటాయించిన సందర్భంగా మంగళవారం ప్రగతి భవన్‌లో మంత్రి కెటిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం కార్పొరేషన్‌కు 100 కోట్ల నిధులు త్వరగా విడుదల చేయాలని ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

# మంథని పట్టణాన్ని నీటముంచిన కాళరాత్రికి నేటికి ఏడాది పూర్తి

- ఉహించని నష్టాన్ని చవిచూసిన ప్రజలు కోట్లల్లో ఆస్తినష్టం
- ఇంకా కోలుకోని ముంపు భాదితులు - ఏడాది గడిచిన భాదితులకు అందని పరిహారం






(ఫైల్ ఫోటోలు)

**మంథని - ప్రభాతవార్త :** మంథని చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో ఊహించని రీతిలో గోదావరినది ఉప్పొంగటంతో పాటు పట్టణాన్ని ఆనుకుని ప్రవహిస్తున్న బొక్కలవాగు పోటుగమ్మటంతో మంథని పట్టణం సగానికిపై వరదనీటిలో మునిగిపోయి కోట్లాది రూపాయల ఆస్తినష్టం జరిగి నేటికి సంవత్సరం పూర్తికావస్తుంది. జూలై 12, 2022 రోజున మంథని ప్రజలకు కాళరాత్రిగా మిగిలిపోయింది. 12వ తేదీ సాయంత్రం మంథని శివారులోని బొక్కలవాగు నిండుగా ప్రవహిస్తు నీటిని కొద్దికొద్దిగా పట్టణంలోకి ప్రవహిస్తుండగా వరద ముంపు పట్టణానికి ఉండదనే నమ్మకంతో ప్రజలు ఆరోజురాత్రి నిద్రించగా తెల్లవారు జామున 4గంటల వరకు పడుకున్న మంచాల కిందకు వరదనీరు వచ్చిచేరటంతో సామాగ్రిని వదిలేసి ప్రాణాలతో బయటపడ్డారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వరదముంపు ముందస్తు సమాచారం ప్రజలకు చెప్పకపోవటంతో భారీస్తాయిలో నష్టపోవాల్సి వచ్చింది. పట్టణంలోని సగానికిపైన వారు ్డల ప్రజలు పీకల్లోతు వరదనీటిలో మునిగిపోయారు. ఒక వర్షం మరోపక్క వరదతో మంథని ప్రజలు ఉక్కిరిబిక్కిరైపోయారు. మంథని మున్సిపల్ పరిధిలోని బొక్కలవాగు పరివాహక ప్రాంతంలో ఉన్న బోయినిపేట, దొంతులవాడ, విశ్వబ్రాహ్మణ వీధి, వాగుగడ్డ, రజకవాడ, సుభాష్‌నగర్, లైబ్రరీ ఏరియా, గౌడ్స్ వీధి, మసీదువాడ, మర్రివాడ, పాతబస్టాండ్ ఏరియా శ్రీపాదచౌక్, అంబేడ్కర్ చౌక్, అంబేడ్కర్ నగర్, పోలీసుస్టేషన్ ఏరియా, పెట్రోల్‌బంక్ ఏరియా, మార్కెట్ యార్డు ప్రాంతం, లైన్‌గడ్డ, కూచ్‌రాజ్‌పల్లి, శ్రీరాంనగర్, గంగాపురి మొదలైన ప్రాంతాలు పూర్తిగా వరద నీటిలోతేలియాడాయి. ఈ వరదల్లో పట్టణంలో వందలాది ఇండ్లలోని విలువైన సామాగ్రి,ఎలక్ట్రికల్ సామాగ్రి నీటమునిగిపోయి పాడైపోయాయి. బియ్యం బస్తాలు పూర్తిగా నీటమునిగి పోవటంతో ప్రతి ఇంట్లో లక్షల్లో ఆస్థినష్టం జరిగింది. అదేవిధంగా వ్యాపార సముదాయాల్లోకి కూడ వరదనీరు చొచ్చుకరావటంతో ఫర్టిలైజర్ దుకాణాల యజమానుల్లు లక్షల్లో నష్టపోయారు. అదేవిధంగా బ్రిడ్జి ఏరియాలోని మెకానిక్ షోరూంల వారు గ్యారేజీల వారు పెట్రోల్‌బంక్‌ల్లో విపరీతంగా నష్టపోయారు. కొంతమంది ఇంకా నష్టాలనుండి తేరుకోలేకపోతున్నారు. కేవలం ఒక్క ఫర్టిలైజర్ దుకాణాల్లోనే దాదాపు కోటికి పైగా నష్టం వాటిల్లిందంటే ఎంతమేరకు వరద నష్టం జరిగిందో తెలుసుకోవచ్చు.

**యేడాది గడిచిన అందని పరిహారం...** ఆకాల వర్షాలు వరదలతో మంథని పట్టణంలో సగానికి పైగా వార్డులో వరదనీటిలో మునిగిపోయి అపార నష్టం జరిగి నేటికి సంవత్సరం పూర్తి అవుతునా ్న ఇంత వరకు భాదితులకు ఏలాంటి పరిహారం ప్రభుత్వం నుండి అందకపోవటం విచారకరం. వరదల్లో నష్టపోయిన వారికి రూ.10వేల చొప్పున పరిహారం అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ హామి సంవత్సరం గడిచిన మంథని ప్రాంతంలో అమలుకాలేదు. తమకు అధికారులు, ప్రజాప్రతినిదులు ముందస్తు వరద సమాచారం ఇవ్వకపోవటంతోనే తాము తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం పరిహారం అందిస్తుందని ఎదురు చూసినను ఏడాది గడిచిన ఇంతవరకు ఏలాంటి పరిహారం ఇవ్వలేదని భాదితులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓట్లకోసం వచ్చే నాయకులు తాము ఆపదలో ఉన్న సమయంలో ఆదుకోకపోవటం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైన వరదల్లో నష్టపోయయిన ప్రతి ఇంటికి ప్రభుత్వం రూ.10వేల పరిహారం చెల్లించాలని భాదితులు డిమాండ్ చేస్తున్నారు.

# మానేరు రివర్ ఫ్రంట్‌పై బుద్దుని విగ్రహం ఏర్పాటు

- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో నిర్మిస్తున్న మానేరు రివర్ ఫ్రంట్‌పై దళితుల గౌరవార్ధం బుద్దుని విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి విజిలేన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశములో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. దళితుల గౌరవార్ధం జిల్లాలో నిర్మిస్తున్న మానేరురివర్ ఫ్రంట్ పై బుద్దుని విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో దళితుల పట్ల వివక్షరహితంగా, గౌరవ ప్రదంగా వ్యవహరిస్తున్నామని, దళితులపై ఇప్పటివరకు రాష్ట్రంలోనే ఎటువంటి అమానుష చర్యలు చోటుచేసుకోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఉన్నత పారిశ్రామీఖ వేత్తలుగా దళితులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. దళితులను వెలివేసిన ఇతర ఎటువంటి సంఘటనలు జరిగిన, జరిగినట్లు ఏవిధంగానైన తెలిపిన వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాగాన్ని ఆదేశించారు. పారితోషకాల విషయంలో కూడా ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరంలో ఎస్సి, ఎస్టీ ఆట్రోసిటి బాధితులకు ఇప్పటి వరకు రూ.37.28 లక్షలు పరిమారం చెల్లించడం జరిగిందని, ఈ సంత్సరంలో 58 అట్రోసిటి కేసులు నమోదు కాగా, అందులో 10 తప్పుడు కేసులని, 13 ఛార్జ్ షీట్, 35 ఇన్వెస్టిగేషన్‌లో ఉన్నాయన్నారు. అట్రోసిటి కేసుల పరిహారం, ఇన్వెస్టిగేషన్ త్వరత్వరగా పూర్తి చేసేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి పి.నతానియేల్, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్‌కుమార్, కమిటీ సభ్యులు మేడి మహేష్, ఎలుక ఆంజనేయులు, కులదీప్ వర్మ, తడగొండ నర్సింబాబు, లకవాత్ రవి, వివిధ మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# పక్కా ఎల్రక్టోరల్ జాబితాను సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పక్కా ఎలక్ట్రోరల్ జాబితాను రూపొందించి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఇఆర్ఓలు, ఎఈఆర్ఓలు, సూపర్ వైజర్లతో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పటిష్టమైన ఎలక్ట్రోరల్ జాబితాను సిద్ధం చేయాలని, డూప్లికేట్ ఓటర్లను జాబితా నుండి తొలగించాలని, చనిపోయిన ఓటరును వారి మరణధృవీకరణ పత్రం, క్షేత్రస్థాయిలో కుటుంబ సభ్యులు ద్వారా కూడా పరిశీలించిన తురువాతే జాబితా నుండి తొలగించాలని, ఇంటి అడ్రస్ మారిన వాటిని పరిశీలించాలని, ఓరుగా అర్హులైన దివ్యాంగుల వివరాలను ప్రతి పోలింగ్ బూత్ వారిగా నమోదు చేసుకొని వారి కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల పనులకు సంబంధించిన ప్రతి రిజిష్టరును సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్‌లాల్, గరిమా అగర్వాల్, జడ్పి సీఈఓ ప్రియాంక, శిక్షణ సంయుక్త కలెక్టర్ నవీన్ నికోలస్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు ఆనంద్‌కుమార్, హరిసింగ్, డిఆర్డిఓ శ్రీలత, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, తహసీల్దార్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.





# పిల్లలకు బాలామృతం తప్పక తినిపించాలి

- అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఎన్నో పోషక విలువలున్న బాలామృతాన్ని పిల్లలకు తప్పకుండా తినిపించాలని అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. పోషణ్ అభియాన్ మంగళవారం పది నిమిషాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం కరీంనగర్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పెరుగుదల పర్యవేక్షణ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న అదనపు ఆహారాన్ని భుజించాలని సూచించారు. అంగన్వాడీలో ఇచ్చే బాలామృతంలో ఎన్నో పోషక విలువలున్నాయని, తప్పకుండా పిల్లలకు తినిపించాలని తెలిపారు. పిల్లల బరువులను పరిశీలించిన ఆమె పిల్లలకు అందిస్తున్న ఆహారం గురించిన తల్లులను, అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. మహిళల్లో రక్తహీనతను నివారించేందుకు తీసుకోవాల్సిన ఆహారాన్ని గురించి తెలియజేశారు. ఈ నెల 20న నులిపురుగుల నివారణ మాత్రలు పిల్లలందరికీ తప్పక ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి సిహెచ్.సంధ్యారాణి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి షాజీదా, కార్పొరేటర్ ఆకుల పద్మ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్, సిడిపిఓ ఉమారాణి, సూపర్‌వైజర్ అరుణ, పోషణ్ అభియాన్ టీం మెంబర్లు రొమీల, సతీష్ పాల్గొన్నారు.



# అర్విన్‌ట్రీ పాఠశాలలో ఎన్నికల కోలాహలం



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంతో కీలకం, ముఖ్యంగా మన దేశంలోని ఎన్నికల సరళికి ప్రపంచ వ్యాప్తంగా ప్రధానమైన స్థానం ఉంది. ఈ అంశాన్ని సందర్భంగా చేసుకొని స్థానిక వాసుదేవకాలనీలోని అర్విన్ ట్రీ ఉన్నత పాఠశాలలో క్యాబినెట్ ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. పాఠశాలలో ఉన్నటువంటి గ్రూపులు ఎలిక్సీర్, కాస్మోస్, నోవ్లైపేస్ నుండి ఒక్కో గ్రూపులో నుంచి ఒక అబ్బాయిని, అమ్మాయిని పరోక్ష పద్ధతిలో నాయకులుగా ఎన్నుకొని మంగళవారం పాఠశాల్ హెడ్‌బాయ్, హెడ్ గర్ల్‌ను ప్రత్యేక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఆరవ తరగతి నుండి పదవతరగతి వరకు గల విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ ఓటు ద్వారా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి అత్యధిక ఓట్లను సాధించిన విద్యార్థిని హెడ్‌బాయ్‌గా, హెడ్‌గర్ల్‌గా ప్రకటించడం జరుగుతుంది. అనంతరం పాఠశాలల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ.. ఎన్నికల సరళి ఏవిధంగా ఉంటుందో విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఎన్నికలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక నాయకుడిని ఎన్నుకోవడానికి వారిలో ఏఏ అంశాలను పరిశీలనలోకి తీసుకోవాలో విద్యార్థులను ఎన్నికల ద్వారా తెలుస్తుందని వివరించారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాలల కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎల్.రమణను పరామర్శించిన
# ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఎల్‌జీ రామ్ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు.వెంట ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## పేద నాయీబ్రాహ్మణ
## కుటుంబానికి రూ.8వేలు ఆర్థిక సాయం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం యువ నాయకుడు స్వయంకృషి గడ్డం వీరేందర్ నాయీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన ముత్యాల దత్తు వారి కుటుంబాన్ని కలిసి వారికి సంఘం ఆధ్వర్యంలో రూ.8వేలను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి శంకర్, స్వయం కృషి సంస్థ సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి, నాయీబ్రాహ్మణ యువ సైన్యం వ్యవస్థాపకుడు, వేములవాడ నియోజకవర్గం నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కోర్తుల రమేష్ తదితరులు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఇటీవల ముత్యాల దత్తు అకాల మరణంలో వారి కుటుంబం ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి మిత్రుడు యువ నాయకుడు గడ్డం వీరేందర్ ఎంతో కృషితో దాతల సహకారంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయీబ్రాహ్మణులు ఈ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.8వేలు చెయ్యడానికి ముందుకు వచ్చి ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## జిపి కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**

**మానకొండూర్, ప్రభాతవార్త :** గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రైతు నాయకుడు, సీనియర్ సిటిజన్, ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ సిబ్బంది కారోబార్స్, బిల్ కలెక్టర్లు, స్వీపర్స్, ఎలక్ట్రిషియన్స్, వాటర్‌మెన్, డ్రైవర్స్ తమన్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జిపి కార్మికుల సమ్మెకు పోలాడి రామారావు సందర్శించి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయితీ తరఫున గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగుల నిస్వార్థ సేవలతో రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు తెలంగాణ ప్రభుత్వం దక్కించుకుందని అన్నారు. సీనియారిటీ గల బిల్ కలెక్టర్లను, కారోబార్లకు పంచాయితీ సహాయ కార్యదర్శిగా ప్రమోషన్లు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సీఎం కేసీఆర్‌కు పోలాడి రామారావు విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు రాష్ట్ర వ్యాప్తంగా తాము సంఘీభావంగా మద్దతు తెలుపుతున్నట్లు రామారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల జిపి కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రేవంత్‌రెడ్డి ఆలోచన దుర్మార్గం

**- కొండపల్కల రైతుబంధు కన్వీనర్ కడారి ప్రభాకర్**



**మానకొండూర్, ప్రభాతవార్త :** పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 24గంటల కరెంటును అందించవద్దని, మూడు గంటలు మాత్రమే సరిపోతుందని మాట్లాడడం దుర్మార్గపు ఆలోచనను మానకోవాలని కొండపల్కల రైతుబంధు కన్వీనర్, మండల బిఆర్ఎస్ నాయకుడు కడారి ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అమెరికా సభలో రైతుల పట్ల ఉన్న నీచపు ఆలోచన కాంగ్రెస్ పార్టీది బయటపడిందన్నారు. రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అన్నారు. రాష్ట్ర ప్రజలు, రైతులు కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త :** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటిచేసి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు, మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్‌వర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, రంగు భాస్కరచారి, నాయకులు కత్తి ప్రభాకర్‌గౌడ్, రావుల తిరుపతి, మీస రమణయ్య, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, అడప రవి, మార్కొండ రమేష్‌పటేల్, కొండ్ర సురేష్, మడ్డి రాకేష్, కొండ్ర వరప్రసాద్ పాల్గొన్నారు.

## బొక్కలవాగు కట్టపైన పచ్చదనాన్ని పెంచుకోవాలి

**- మున్సిపల్ వైస్ చైర్మన్ కుమార్**

**మంథని - ప్రభాతవార్త:** మంథని పట్టణంలోని బొక్కలవాగు కట్టపైన పచ్చదనాన్ని పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బొక్కలవాగు కట్టపైన హరితహారంలో భాగంగా ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రానున్న వర్షాకాల సీజన్‌లో వీలైనన్ని ఎక్కువగా మొక్కలను నాటే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రజలు కూడ ఖాళీస్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



## డబుల్ బెడ్‌రూం మౌలిక సదుపాయాలకై
## మంత్రి ప్రశాంత్‌రెడ్డితో ఎమ్మెల్యే సమావేశం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా నూకపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 4520 డబుల్ బెడ్‌రూం ఇండ్ల మౌలిక వసతులు విద్యుత్,నీరు,డ్రైనేజి సదుపాయాల నిమిత్తం మంత్రి ప్రశాంత్‌రెడ్డి సూచన మేరకు డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి ఛాంబర్‌లో హౌసింగ్ సిఈ రవీంధర్‌రెడ్డి,ఎస్ఈ బలరాం,ఓఎస్‌డి ముకుందరెడ్డితో కలిసి సమావేశంలో పాల్గొని డబుల్ బెడ్ రూంల కోసం విద్యుత్,నీరు,డ్రైనేజి సదుపాయాలకు నిధుల కోసం అంచనాలు,నిధుల మంజూరుపై చర్చించిన జగిత్యాల శాసన సభ్యులు సంజయ్‌కుమార్.ఈ సమావేశంలో పిఆర్ ఈఈ రహమాన్,డిఈ మిలింద్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పారిశుద్ధ్య కార్మికుల వినతి



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామ పంచాయతీ కార్మికుల చేపట్టిన నిరవధిక సమ్మె ఆరవ రోజులో భాగంగా రాష్ట్ర జెఏసి నాయకత్వం ఆదేశాల మేరకు మంగళవారం గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపిడివో కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సమస్యలుతో కూడిన వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ జెఏసి నాయకులతో చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల జిపి కార్మికులు పాల్గొన్నారు.

## జాకారం మినీ గురుకులం తనిఖీ చేసిన పీఓ

### మెనూ ప్రకారం భోజనం పెట్టాలి
### డార్మిటరీ, తరగతి గదుల్లో ఫ్యాన్లు పెట్టాలి

**ములుగు, జూలై 11, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని జాకారం మినీ గురుకులంను ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్రాగునీటి వనరుల లభ్యతపై హెడ్ మాస్టర్‌తో ఆరా తీయగా, త్రాగునీటి అవసరాల కోసం ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ అందుబాటులో ఉందని, బోర్ వెల్ నీటిని సాధారణ అవసరాలకు ఉపయోగిస్తున్నామని హెచ్.ఎం తెలిపారు. తనిఖీ సమయంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తూ, విద్యార్థులతో సంభాషించి, ఆహార రుచిపై తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆయన వార్డెన్ కు సూచించారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిష్టర్‌ను పరిశీలించి, విద్యార్థుల రోజువారీ కార్యకలాపాలు, షెడ్యూల్ ప్రకారం ప్రారంభమయ్యే సిలబస్, విద్యార్థుల రిపోర్టింగ్ స్థితి తదితర అంశాలను పరిశీలించారు. స్టోర్ రూం ను పరిశీలించి గుడ్లు, కూరగాయల పరిమాణం కొనుగోలు అందించడంపై హెడ్ మాస్టర్ మరియు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌తో విచారించి, విద్యార్థులకు తాజా వస్తువులను అందించడానికి రెండు రోజులకు ఒకసారి గుడ్లు మరియు కూరగాయలు వస్తువులను కొనుగోలు చేయాలని ఆదేశించారు. డార్మిటరీలు, తరగతి గదులు, స్టోర్ రూంలకు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని హెడ్ మాస్టర్ ప్రాజెక్టు ఆఫీసర్‌ను అభ్యర్థించారు. దీనితో ఆయన స్పందించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ కు ఫోన్ ఆదేశించారు.

# కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తోంది

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తోందని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మంగళవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ విలేకరుల సమావేశం నిర్వహించారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడం రేవంత్‌కు ఇష్టం లేదని,మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తుందని అన్నారు.రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుకు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందన్నారు.ఉచితాలు వద్దు అంటున్న రేవంత్ పెన్షన్లు పెంచుతామని ఎలా ప్రకటించారు.అది అవాస్తవమా సమాధానం చెప్పా లని అన్నారు.3 గంటల కరెంటు ఇస్తే చాలు అంటున్నాడు.కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇక 3 గంటల కరెంటు వస్తుందన్నారు.ఉచితాలు వద్దు అంటున్న రేవంత్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.బిజెపి మోటార్లకు మీటర్లు పెట్టాలని చూస్తోందని,కాంగ్రెస్ 24 గంటల కరెంటు విద్యుత్ వద్దు అంటుందని,ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయన్నారు.కాంగ్రెస్ హాయంలో రాత్రి కరెంటు వల్ల కరెంటు షాక్‌లు,పాము కాట్లతో రైతులు చనిపోయేవారని అన్నారు. కాంగ్రెస్,బిజెపిని బంగాళాకాతంలో పాతేయాలని,రైతులు మేల్కొని కాంగ్రెస్,బిజెపిలకు బుద్ధి చెప్పాలని అన్నారు.రేవంత్ మాటలతో కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని మరోసారి స్పష్టం అయ్యిందన్నారు.మూడు గంటల కరెంటు ఇచ్చే పార్టీకి మూడు సీట్లే.మూడు గంటల కరెంటు వల్ల ఆత్మహత్యలు పెరుగుతాయని అన్నారు.రైతులు రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి చెంప చెళ్లమనిపించే విధంగా నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ వచ్చే సంక్షేమ పథకాలన్నీ రద్దు చేస్తారు.ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీది.గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెష్ పార్టీది అన్నారు.మరోసారి తనరైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయటపెట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,నాయకులు ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,చంద్రశేఖర్‌గౌడ్,బాదినేని రాజేంధర్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలి

**- అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీనివాస్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ప్రతీ కార్యకర్త పాటు పడాలని, నూతనంగా నియమితులైన యువజన కాంగ్రెష్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్లు బండ శ్రీనివాస్ గౌడ్, చెవుల తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. తమ నియామకాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారిరువురు మాట్లాడుతూ పార్టీ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వేటు తప్పదని, దీనిలో భాగంగానే పూదరి చంద్రశేఖర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందనితెలిపారు. ఇకనైనా కోవర్టు రాజకీయాలు మానుకొని, అసత్య ప్రచారాలను నిలిపివేయాలని హితవు పలికారు. ఎవరి అండ చూసుకొని నాటకాలు ఆడుతున్నావో తెలుసునని, త్వరలోనే బండారం బయట పెడుతామని హెచ్చరించారు. పార్టీకి, ప్రజలకు సేవ చేయమని యువజన అధ్యక్షునిగా అవకాశం ఇస్తే వినియోగించుకోని అసమర్థుడని ఎద్దేవ చేశారు. విజయ రమణా రావును విమర్శిస్తే సహించేది లేదని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు తమ్మనవేన శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, తిరుమలేష్, మిట్టపల్లి శ్రీకాంత్, మధూకర్, పరుశరాం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తమ నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే విజయరమణా రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, అసెంబ్లీ ఇన్‌ఛార్జి తిప్పరపు సంపత్, జెమిని గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కాళేశ్వరం అద్భుతమైన ప్రాజెక్ట్

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎంపిపి జనగామ శరత్ రావు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం రైతుకు పెద్దపీట వేస్తుంది కాబట్టి అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కట్టి నేడు బలమైన కార్తులు పోయి ఇప్పటికీ పెద్ద వర్షాలు పడకపోయినా మండలానికి మానేరు నీటిని కాల్వ ద్వారా వదిలి రైతులకు నాటువేయడానికి వీలుగా నీటిని అందిస్తున్నామని, ఒకప్పుడు వర్షాలు వేలకు రాక నారు ముదిరిపోయేదని, ఇప్పుడు వర్షాలు రాక భూగర్భ జలాలు అడుగంటి, బోరు బాయిలు వెనక్కి పట్టినా వరి నాటుకు కాలువల ద్వారా నీరు అందిస్తున్నామని, ఇదికేవలం కాళేశ్వరం నుంచి ఎత్తిపోతల ద్వారా వేసవి కాలంలో మానేరును నింపుకోవడం వల్లే ఇప్పుడు వర్షా భావ పరిస్థితులు ఏర్పడ్డా రైతులకు ధైర్యంగా నీటిని అందించగలుగుతున్నామని, రానున్న రోజుల్లో ఒక వేళ వర్షాలు పడకున్నా మల్లన్న సాగర్ ద్వారా మానేరు నీటిని ఎత్తిపోసి వర్షాకాలం పంటకు నీరు ఇద్దామని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని మంత్రి కెటిఆర్ మండల ప్రజాప్రతినిధులతో చెప్పారని ఎంపిపి తెలిపారు. గత ఐదు రోజుల క్రితం మానేరు నీటిని వదలగా మల్లారెడ్డిపేట లోతు చెరువు నుంచి సోమవారం రోజున ముస్తాబాద్ మండలానికి గేట్లు ఎత్తి నీటిని వదిలారని, ఒకటి రెండు రోజుల్లో మానేరు నీరు మండలానికిచేరుకుంటుందని, రైతులు సంతోషంగా వ్యవసాయ పనులకు సిద్ధపడాలనికోరారు. రైతులకు పెద్ద పీట వేసే వ్యక్తి దేశం ఒక కెసిఆర్ మాత్రమే అని, మండల రైతుల పక్షాన ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## ముస్తాబాద్ బిజెపి పార్టీలో ముసలం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలో గత కొద్ది రోజులుగా ముస్తాబాద్ బిజెపి పార్టీలో ముసలం మొదలైంది. పార్టీలోకి నూతనంగా వచ్చిన ఓ నాయకుని అండతో గ్రూప్ రాజకీయాలకు తెర లేపారని కార్యకర్తలు బాహాటంగానే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి పార్టీలో ఉంటూ రాష్ట్ర, జిల్లా నాయకత్వం పిలుపు మేరకు క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని విస్మరించి, స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలో చేరిన కొందరి వల్ల పార్టీలో క్రమశిక్షణ గాడి తప్పిందని, ఒక వర్గం నాయకుల ఆధిపత్య ధోరణితో కార్యకర్తల మనోభావాలు దెబ్బ తినేలా కార్యక్రమాలు చేపడుతూ పలు సందర్భాలల్లో ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి ఐకమత్యంతో ఉత్సాహంతో ఉరకలెత్తే పార్టీని గ్రూపులుగా విభజించి పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని, మండల పార్టీ ముఖ్య నాయకులు కొందరు ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ విషయం జిల్లా నాయకత్వం దృష్టికి ఇది వరకే తీసుకెళ్లినట్లు సమాచారం. రానున్న రోజుల్లో జిల్లా నాయకత్వం స్పందించి గ్రూప్ రాజకీయాలకు స్వస్తి పలకకపోతే పెద్ద ఎత్తున పార్టీ పదవులకు పలువురు రాజీనామా చేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలకు కొందరు ముఖ్యులు దూరంగా ఉంటుండగా, మరికొందరు అంటి ముట్టనట్లు కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం త్వరగా దిద్దుబాటు చర్యలు మొదలు పెడుతుందో.. లేదో.. వేచి చూడాల్సిందే.

## ఎస్సీ కార్పొరేషన్ చెక్కుల పంపిణీ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని 24 మంది లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుంచి విడుదలైన 50వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు మండల ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గుండం నర్సయ్య మాట్లాడుతూ దళితులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వారి సొంత కాళ్ల మీద వారు నిలవడం కోసం దళితులకు అండగా నిలిచి ఎలాంటి బ్యాంక్ గ్యారంటీల ఏకుండా ఒక్కొక్కరికి 50వేల రూపాయల చొప్పన మండలంలోని 24 మందికి వారి అకౌంట్లో డబ్బులు జమా చేశారని, కెసిఆర్, కెటిఆర్ సేవలను దళితులు మరువకూడదని అన్నారు. అనంతరం సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ వర్గం, ఆ వర్గం అని కాకుండా సబ్బండ వర్గాల ప్రజలకు ఏదో ఒక రకంగా మేలు జరుగుతుందని, ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుతున్నాయని, రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించిన ఈ నిధులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జనగామ శరత్ రావు, కో ఆప్షన్ సభ్యులు శాదుల్ హుస్సేన్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.



## గొర్రెల పెంపకాదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో మంగళవారం రోజున ప్రాథమిక గొర్రెల పెంపక దారుల సహకార సంఘ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఇట్టి ఎన్నికల్లో గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా రాధారపు ఓదెలు, కార్యదర్శిగా తేలు వెంకటయ్యలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వీరితో బాటుగా డైరెక్టర్లుగా బుద్ధి సంతోష్, గంగుల అయిలయ్య, బండి బాలయ్య, రాధారపు సరవ్వలు ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆసరి మొండయ్య, గ్రామ మాజీ సర్పంచ్ ఆసరి ఎల్లయ్య, మాజీ అధ్యక్షుడు ఆసరి అయిలయ్య, మాజీ ఉపాధ్యక్షుడు తేలు కొమురయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కుల సంఘ అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడతానని, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన యాదవ కుల బాంధవులకు నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు బిఆర్ఎస్ నిరసన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ,రైతులకు 3 గంటల విద్యుత్ చాలంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన కార్యక్రమాలు.నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి,వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు 12న బుధవారం జగిత్యాల నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు తెలియజేసి,దిష్టిబొమ్మ దహనం చేయాలన్నారు.

## చిన్నాపూర్ గ్రామ సర్పంచ్ రాజీనామా

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామ సర్పంచ్ దమ్మ లతశ్రీ పదవికి రాజీనామా చేసింది.గత కొన్ని నెలల నుండి ప్రభుత్వ నిధులు రాక గ్రామంలో సేవ చేయలేని అసమర్థత,మానసిక ఒత్తిడి కారణంగా రాజీనామా చేసినట్లు లతశ్రీ తెలిపారు.తన రాజీనామా పత్రాన్ని తన భర్త దమ్మ నర్సింగంతో కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలోని డిపివో కార్యాలయంలో అందజేశారని,అధికారులు ఆమోదించినట్లు లతశ్రీ తెలిపారు.

## హిందీ టీచర్ లేడు.. ఉన్న టీచర్లు సెలబస్ చెప్పడం లేదు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని నామాపూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు హిందీ సబ్జెక్ట్ బోధించడానికి ఉపాధ్యాయులు లేరని, మిగతా సబ్జెక్టులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు ప్రారంభించలేదని ఆరోపిస్తూ మోడల్ స్కూల్ ఎస్‌ఎంసి చైర్మన్ కదిరె శంకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. హిందీ సబ్జెక్ట్ టీచర్‌ను ఇంకా రిక్రూట్మెంట్ చేయలేదని, ఇప్పుడున్న ఉపాధ్యాయులు ఈ ప్రాంతం నుంచి ట్రాన్స్ ఫర్ అవుతున్నామనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు పాఠాలు సరిగా చెప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్ చదువుకునే విద్యార్థులు తరగతి గదుల్లో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, దోమలు కుట్టి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు తక్షణమే స్పందించి, విద్యార్థులకు సరైన విద్య అందేలా సరైన వసతి సౌకర్యాలు కల్పించాలని, విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఎస్‌ఎంసి చైర్మన్ అధికారులను కోరారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, బిజెపి పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ముస్తాబాద్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ దేవాలయాలలో పూజలు నిర్వహించి, పట్టణ కేంద్రంలో కేక్ కట్ చేసి టపాకాయాలు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో పేషంట్లకు పండ్ల పంపిణీతోపాటు సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.